Entered

హ్యాపీ బర్త్‌డే

(2-1-2005నుంచి
8-1-2005వరకు)

వి. ఆశ్లేష్
3సం॥, 2.1.2002
మాధురి-జయశంకర్
నరసన్నపేట-శ్రీకాకుళం

ప్రశాంత్‌రెడ్డి
జనవరి-2
పద్మ-పాండురంగారెడ్డి
అంబేద్కర్‌నగర్-మెదక్

చందన
5సం॥, 2.1.2000
శ్రీలత-సాయిరాం
సంతోష్‌నగర్-ఖమ్మం

సునైనా (సోను)
5సం॥, 3.1.2000
నేహ-ఆనంద్‌బాబు
వైజాగ్

మానస (మనోజ్ఞ)
3సం॥, 3.1.2002
జ్యోతి-మహేశ్వరరావు
పాచిపెంట-విజయనగరం

శ్రీహరి శేఖర నాయుడు
జనవరి-4
విజయలక్ష్మి-సూర్యనారాయణ
ఉత్తరావల్లి-విజయనగరం

అభినయ (అభి)
1సం॥, 4.1.2004
కవిత-రాములుగౌడ్
లింగారెడ్డిగూడెం-నల్లగొండ

చింతకింది
1సం॥, 5.1.2004
సునీత-శ్రీనివాస్
అశోక్‌నగర్-కరీంనగర్

కాజల్
5సం॥, 5.1.2000
పుష్పలత-శేఖర్‌కుమార్
విశాఖపట్నం

ఎన్.వినయ్
1సం॥, 5.1.2004
పాప-దిలీప్
తుళ్ళూరు-గుంటూరు

పవన్‌కుమార్
జనవరి-6
గోవిందమ్మ-కురుమయ్య
వనపర్తి-మ॥నగర్

కె. చరణ్‌తేజ
8సం॥, 6.1.1997
సరళకుమారి-శ్రీనివాస్
పాణ్యం-కర్నూలు

జి.సుస్మిత
2సం॥, 7.1.2003
ఎల్లమ్మ-బాలస్వామి
మైలారం-మ॥నగర్



శ్రీరామ్-శ్రీధర్
6సం॥, 7.1.1999
చంద్రకళ-శ్రీనివాస్
పెద్దదొర్నాల-ప్రకాశం

గాయత్రి
జనవరి-7
సుజాత-వెంకటేష్
నారాయణపేట-మ॥నగర్

సమత
9సం॥, 8.1.1996
విజయలక్ష్మి-గౌరీశంకరరావు
ఉక్కునగరం-విశాఖ

సాయిసుందర్
జనవరి-8
ప్రసన్నకుమారి-చక్రవర్తి
సంతోష్‌నగర్-హైదరాబాద్

సుధీర్‌కుమార్
జనవరి-8
ఉమాదేవి-ఆదిశేషయ్య
పాణ్యం-కర్నూలు

హాఫ్సా
1సం॥, 8.1.2004
హసీన-చాంద్
కల్లూరు-ఖమ్మం

ఠాగూర్-బిందు
2సం॥, 2003- 4సం॥, 2.12001
అరుణ-బాబు
బిటిఆర్‌నగర్-తిరుపతి

హృతిక్
3సం॥, జనవరి-2002
లీల-నాయక్
అంబేద్కర్‌నగర్-రంగారెడ్డి

సోమసుందర్
సునీత-సుజన్న
పసుపుల-కర్నూలు

హరికిరణ్
రమాదేవి-చంద్రాయుడు
బుద్ధప్పనగర్-అనంతపురం

ఆశా బేగం
రజియా-మహబూబ్ ఆలి
యానంపేట్- ఘట్‌కేసర్

జాహ్నవి
వరలక్ష్మి-రంగారెడ్డి
కొండాపూర్-హైదరాబాద్

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం

సుస్వరలక్ష్మి

డిసెంబర్ 19వ తేదీ కవర్‌స్టోరీలో సుబ్బులక్ష్మిగారి జీవిత విశేషాలు చక్కగా వివరించారు. ముఖ్యంగా ఆమె కలర్‌ఫొటో చాలా బాగుంది. ఆమె మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. శ్రోతలకు గానమాధుర్యాన్ని చవిచూపిన కోయిలమ్మను ప్రభాతగీతంలోనూ, భజగోవిందం స్తోత్రంలోనూ చూసుకోవాల్సిందే అన్న వాక్యం మా మనసుకెంతో హత్తుకుంది. డికె పట్టామ్మాళ్, ఎమ్‌ఎల్ వసంతకుమారివంటి సాటి విద్వాంసుల గానం వలే పండితులకే పరిమితం కాక ఎమ్మెస్‌గారి గానం జనసామాన్యానికి చేరువయ్యింది. ఆమె దానగుణం చాలా గొప్పది. కోట్లాది రూపాయలను సేవా కార్యక్రమాలకు అందేలా కచేరీలు చేసింది. ఈనాటి విద్వాంసులు ఆమె నుంచి స్ఫూర్తి పొందాలి. ఎమ్మెస్‌గారి సీడీలు, క్యాసెట్లు జాగ్రత్తపరిచి ముందు తరాల వారికి అందించడానికి ప్రభుత్వంవారు పూనుకోవాలన్న రచయిత్రి సూచన సమంజసమైనది.

–వేమూరి ఆంజనేయులు(టీచర్),
టికొప్పెరపాడు, ప్రకాశం

సుస్వరాల్లే...

కవర్‌స్టోరీ చదివి చలించిపోయాం. చాలా కాలం క్రితం హంపీలో ఆమె గానం విన్న జ్ఞాపకాలు మా మదిలో మెదిలాయి. ఆ సుస్వరాలు నేడు సుదూర తీరాలకు వెళ్ళిపోయాయి. కర్ణాటక సంగీతంలో ఆమెకు ఆమెయే సాటి.

–కైపా నాగరాజు, అనంతపురం

సంగీత ధ్రువతార

కవర్‌స్టోరీలో... కళలకు కాణాచి అయిన మధురమీనాక్షి ఒడిలో జన్మించిన ఎం ఎస్ సుబ్బులక్ష్మి గురించి చదివి ఎంతో తెలుసుకున్నాం. ఆమె తన ప్రజ్ఞాపాటవాలను లోకానికి చాటుకున్నారు. కర్ణాటక సంగీతంలో ప్రసిద్ధిచెందిన సుబ్బులక్ష్మి మహాత్మాగాంధీ మన్ననలు కూడా పొందడం విశేషం. భారత కోకిల సరోజినీ నాయుడు చేత ప్రశంసలు పొందిన గాన కోకిల సుబ్బులక్ష్మి. ఎంఎస్ గురించి అన్ని వివరాలు తెలియజేసిన ప్రజాశక్తికి అభివాదాలు.

–కామిడి సతీష్‌రెడ్డి (టీచర్),
జడలపేట, వరంగల్‌జిల్లా.

కచేరీ కోకిల

కవర్‌స్టోరీ "సుస్వరలక్ష్మి...సుబ్బులక్ష్మి" ఆద్యంతమూ ఆసక్తితో చదివించింది. కర్ణాటక సంగీతంలో నూతన పోకడలూ, కచేరీల ద్వారా విభిన్న, విలక్షణ స్వరరాగాలను ఆలపిస్తూ తన జీవితకాలంలో అసంఖ్యాక ప్రోగ్రామ్‌లు ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు పొందిన 'కచేరీ కోకిల' ఎంఎస్.

–ఎండి ముస్తఖీమ్, కొల్లాపూర్,
మహబూబ్‌నగర్‌జిల్లా.

శిరోధార్యం

కచేరీ శీర్షికలో వచ్చిన 'శిరోధార్యం' రచన చాలా బాగుంది. ఎంత చిన్న విషయమైనా పెద్దదిచేసి రోగికి చెప్పి గాబరాపెట్టి డబ్బులు గుంజే డాక్టర్లపై మంచి చురక. హెల్మెట్ బరువు ఏమోగానీ కొన్ని బాధలను ఆసరాగా చేసుకొని డాక్టర్లు రోగులతో ఆడుకునే ఆటలు వర్ణించిన తీరు ఆకట్టుకుంది.

–బాసంగి లక్ష్మీకాంతమ్మ,
గాజువాక, విశాఖపట్టణం.

శిల్పకళామణి

రియల్‌స్టోరీ శీర్షికలో శిల్పాలుగా శిలలను మలచి జీవంపోస్తున్న శిల్పకళామణి విజయలక్ష్మి గురించి బాగా రాశారు. శిల్పకళ పట్ల తనకున్న మక్కువతో తన హృదయాన్ని శిల్పారామంగా చూసుకుంటున్న విజయలక్ష్మికి శిల్పాలే తలలు వంచి అభివాదం చేస్తాయి.

–మేదూరి సత్యనారాయణ,
ఖైరతాబాద్, హైదరాబాద్-4

ప్రపంచమే శబ్దం

'మనలోమాట'లో శబ్దమయ ప్రపంచం అన్నారు. ఈ రోజుల్లో శబ్దకాలుష్యం విపరీతంగా వుంటోంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయని అర్థం చేసుకోవడం లేదు. పంటల పలకరింపులు, చెట్లగాలులు ఆరోగ్యానికీ మంచిది, వాతావరణం శబ్దమయప్రపంచంగా మారుతుంది.

–కమ్మరి భూమయ్య, దౌల్తాబాద్.

శబ్ద కాలుష్యం

శబ్దకాలుష్యం గురించి రాసిన విషయాలు పశుపక్ష్యాదులకు, హృద్రోగులకు ఎంత హాని కలిగిస్తుందో ఈ మత పిచ్చి ఉన్నవాళ్ళకు బోధపడుతుందా? మైకులహోరుతో మతంమత్తు చిందించే వీరు అన్నమో రామయనే వాళ్ళకు మెతుకు విదల్చరు. రకరకాల భజనలు, ప్రార్థనలు ఎవరికివారు చేసుకోక ఇలా మైకులతో శబ్ద, సాంస్కృతిక కాలుష్యాలు గావిస్తున్నారు. కవర్‌స్టోరీ, కార్టూన్‌కదంబం, కళాసాహితిలో సియస్ రావు గురించి రాసిన రచన ఇలా అన్ని బాగున్నాయి.

–పినాకిని, అనకాపల్లి, విశాఖజిల్లా.

మనలో మాట

వదంతి...

వదంతులకు-

స్పీడెక్కువని శాస్త్రం చెబుతోంది! సునామీ అంతటి వేగమనీ... ప్రమాదమనీ అన్నా ఒప్పుతుంది సుమా!

వదంతివల్ల వాస్తవ రూపం మరుగున పడుతుంది. తద్వారా ఒరిజినల్ రంగు మారిపోతుంది. వాటి స్థానంలో సొంత కవిత్వం చోటు చేసుకుంటుంది!

నడిరోడ్డు మీద-

మీరు నా కాలరట్టుకున్నారనుకుందాం!

ఈ దృశ్యం పదిమంది దృష్టిలో పడుతుంది. పదిమందీ పదిరకాలుగా తలో కథా తయారుచేసుకుంటారు!

మచ్చుకి కొన్ని కథలు ఈ బాణీలో వుంటాయి!

నేను మీ దగ్గిర తీసుకున్న అప్పు తీర్చలేక దారులు మార్చి తిరుగుతున్నాననుకుంటారు. నా దురదృష్టం కొద్దీ నేను మీ కంటపడిన కారణంగా మీరు నా కాలరట్టుకున్నారనుకుంటారు!

నా రాత కోతల్లో-

అడ్డూ అదుపూ లేకుండా మిమ్మల్ని ఉతికేస్తున్నందుకు తట్టుకోలేక నన్ను మీరు మర్డర్ చేయడానికొచ్చి - నేను చేతులు జోడించడం వల్ల ఆ ప్రయత్నం వదిలేసేరని భ్రమపడతారు!

ఒకానొక స్త్రీ విషయంలో-

మీరూ నేనూ తగువు పడ్డామనీ... పరిష్కారం కోసం నడిరోడ్డు మీద తొందరపడ్డామనీ... తొందరపడి ఊహిస్తారు!

అసలు నిజమేమిటో వాళ్ళకేం తెలుసు?

అది మీకు తెలుసు.. నాకు తెలుసు!

ఎవరైనా జోకు వినిపిస్తే మీరిచ్చే రెస్పాన్సు తీరు ఎంతో వైభవంగా వుంటుంది. తెరలు తెరలుగా వచ్చే నవ్వుని ఆపుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తారు!

ఆ ప్రయత్నంలో-

జోకిన మనిషి మెడమీద చెయ్యివేస్తారు!

అతని కాలరు పట్టుకుని గుంజుతారు!

ఈ విన్యాసాలను జనం అపార్థం చేసుకుంటారు. అపార్థం పెట్టుబడిగా కథ అల్లుతారు. దాన్ని ఊరు ఊరంతటికీ వినిపిస్తారు. మన చెలిమి మీద బురద చల్లుతారు. అంచేత - మనం పదిమంది మధ్యా నడిచేప్పుడు ముందు వెనుకలు చూసుకోడం మంచిది! లేకపోతే వందతులకు మనమే అవకాశమిచ్చినట్టవుతుంది!

ఈ సూత్రం -

కేవలం రోడ్డు మీదే కాదు!

బతుకు బాటకీ వర్తిస్తుంది!

❖

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం... . . . 4
ఓరా! . . . 5
కవర్ స్టోరీ . . . 6
బాలల కథ . . . 11
బాలనేస్తాలు . . . 12
జీవనశైలి . . . 16
నువ్వద్ది . . . 17
ఆరోగ్యం . . . 18
పుస్తక పరిచయం . . . 20
న్యాయసలహాలు . . . 24

ఇంకా...

ఎందుకిలా మారావు సంజూ..

కథ ... 9, 10

జీవితాన్ని తిప్పిన గడియారం

రియల్ స్టోరీ ... 14, 15



రాజస్థాన్ ముఖద్వారం ఆల్వార్

టూరిస్ట్‌గైడ్ . . . 21

నాడు 'పల్లె నుండి ఢిల్లీ' దాకా... నేడు 'ఆంధ్ర నుండి అమెరికా' వరకు...

కళాసాహితి . . . 22, 23

అప్పుడు నా ఇంగ్లీషు
శంకర్ దాదా ఇంగ్లీషు
ఇప్పుడు నేను
ఇంగ్లీషులోనే దాదా !



శంకర్ దాదా M.B.B.S. సినిమా చూశారా? అందులో మాట్లాడినట్లుగా చాలా కాలంగా నేను ఇంగ్లీషులో మాట్లాడుతుండేవాడ్ని. నేను మాట్లాడే ఇంగ్లీష్ చూసి నా ఫ్రెండ్సు నన్ను ఎగతాళి చేసేవారు. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న నాకు ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడక పోవటం ఇబ్బందిగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది.

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌వారి డైరక్టు కోచింగు క్లాసుకు ప్రతి రోజు ఒక గంట వెళ్ళి 60 రోజులలో సరళంగా ఇంగ్లీషులో మాట్లాడటం నేర్చుకున్నాను. ధైర్యంగా చెబుతున్నాను. ఇప్పుడు నేను ఇంగ్లీషులో నిజంగానే దాదా !

పగలు, మధ్యాహ్నం లేక సాయంత్రం ఇలా మీకు అనువైన సమయంలో ప్రతిరోజు ఒక గంట వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌కు రండి. సరళంగా ఇంగ్లీషులో మాట్లాడటం నేర్చుకోండి.

ఇంతవరకు 16 లక్షలకు పైబడినవారు శిక్షణ పొంది సరళంగా ఇంగ్లీషు మాట్లాడుతున్నారు. ఇక మాట్లాడబోయేది మీరే !

VIVEKANANDA INSTITUTE

9, Madley Road, T.Nagar, Chennai-600017.

మీకు దగ్గరలో ఉన్న మా కోచింగు సెంటరులో నేడే సంప్రదించండి

HYDERABAD:

S. R. NAGAR	☎ 23714330
DILSUKHNAGAR	☎ 24044352
VANASTHALIPURAM	☎ 24122464
MEHDIPATNAM	☎ 55755888
A. S. RAO NAGAR	☎ 55497992
NARAYANAGUDA	☎ 55155441

RAJAMUNDRY	☎ 2422003
KAKINADA	☎ 2386638
VISAKHAPATNAM	☎ 2738892
VIJAYAWADA	☎ 5530053
GUNTUR	☎ 2238541
NELLORE	☎ 2327702
THIRUPATI	☎ 2252878
CUDDAPAH	☎ 224445
ANANTAPUR	☎ 241029
KURNOOL	☎ 248099
PRODDATUR	☎ 250550

డైరెక్టు కోచింగు క్లాసులలో చేరలేనివారు మా 'హోమ్ స్టడీ కోర్స్' మూలంగా ఇంట్లో ఉంటూనే తీరిక సమయంలో ఈజీగా ఇంగ్లీషు నేర్చుకోవచ్చు. మొత్తం కోర్సు ఫీజు రూ. 575/- మాత్రమే. (044) 24347034, 24341216 నెంబరుకి ఫోన్ చేస్తే చాలు. కోర్సు పాఠాలు VPP ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వచ్చేస్తాయి.

01 / TEL / 05 / NAGA


నాకు తెలియదా ఏంటి, వీళ్లు సునామీ బాధితులని...
ఎప్పటికైనా పనికొస్తారు...


సునామీ అలలు వచ్చి వెళ్ళిపోయాయి...
ఇవి వీళ్ల కన్నీళ్ళు... మనం స్పందించకపోతే
మనల్నే ముంచుతాయి మేడం...
నాగపట్నం


మన వాళ్ళే సార్, వాళ్ల గురించి కూడా
రాయమంటున్నారు...
వైఎస్ ఫ్యాక్షన్
నేరచరిత్రపై
పుస్తకం: బాబు

ఓరా!

భల్లే...భల్లే...భజరంగ సింగ్



తాడిని తన్నేవాడుంటే తలనే తన్నేవాడుంటాడని ఊరికే అనలేదు మరి! భజరంగసింగ్ దలాల్ అనే మన లాయరుగారిలాంటోరిని చూసి అనుంటారు. ఈయన అడ్వకేట్ అయ్యుండీ...అడ్డకేటులాగా ఏదో ఫోర్ టంటీ పని చేశారు. అందుకని మన ప్లీడరుగారిని తిహార్‌జైల్లోకి తోశారు. సదరు న్యాయవాది మహాశయుడు జైల్లో ఉండగా వారి ఒంటికి కాస్తంత అనారోగ్యమనిపించి హాస్పటల్‌కి మార్పించుకున్నాడు. తనకే మందులూ పడవనేసి ప్రకృతివైద్యం చేయించమని రిక్వెస్టు చేశాడు కూడా ! కావాలంటే తాను విడుదలయ్యాక బిల్లు తాను కట్టుకుంటానని ఒట్టేశాడంట. లాయరే కదా లయ్యరు కాదుకదా అని మన లాయరుంగారికి స్పెషల్ లగ్జరీ రూమ్ బుక్‌చేసి పోలీసులు బుక్కయిపోయారు. తొట్టి స్నానాలు, తైల మర్ధనాలు మొదలగు పంచకర్మలు చేయించుకున్న మన అడ్వకేటు' భజరంగ సింగ్ దలాల్‌జీ బెయిల్ పుచ్చుకుని మాయం అయిపోయాడు. దానితో అందరినెత్తినా టోపి పెట్టే తమ నెత్తిమీద లక్షా యాభైవేల రూపాయల నేమరోపతి హాస్పటల్ బిల్లు పెట్టాడురో బాబో అంటున్నారు. అది ఎవరినెత్తిమీదేద్దామా అని రాబోయే కేసు కోసం స్టేషన్‌లో చకోరంలా ఎదురుచూస్తున్నారు.

డెంగ్యూ దోమతో కొత్తరకం ఢిష్యూం...ఢిష్యూం...



మలేరియా దోమల్నే ఇంతవరకూ మట్టుబెట్టలేక ఛస్తుంటే మరో రకం, ఇంకోరకం, మరింకోరకం ఇలా రకాలమీద రకాల దోమలు వచ్చేస్తున్నాయి. రకరకాల జబ్బులొచ్చేస్తున్నాయి. ఇటీవల కొత్తగా దయచేసినవారే డెంగ్యూ దోమగారు. వీరు కుట్టడం, డెంగ్యూ జ్వరమనే అంతుబట్టని జర్వం వచ్చేయడం...అది ఏ మందుకీ త్వరగా లొంగకపోవడంతో ఏం చెయ్యాలా అని తెగాలోచించేస్తున్నారు. అలా అలోచించేయగా...మన మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సైంటిస్టులకు ఓ ఐడియా తోచింది. 'ఎట్రాక్టిసైడ్' అను ఓ ద్రావణాన్ని కనుగొన్నారు. అది 'హాయ్ డియర్ డెంగ్యూ వెల్‌కమ్ వెల్‌కమ్' అని ఆహ్వానించి ఆ ద్రావణంలో గుడ్లు పెట్టేలా ఆకర్షిస్తుందిట ! అంతే ఆ గుడ్డుని లార్వా అనే రెండోదశక్కూడా పోనియ్యదటా ద్రావణం. అలా డెంగ్యూతో చేయలేకపోయినా దాని సంఖ్యతో "ఢిష్యూం...ఢిష్యూం" చేసినా చాలనుకుంటున్నారు.

మహా చాక్లెట్



ఇటలీ నలభీమ మహాన్‌లు 3,300 కిలోల మహాచాక్లెట్ తయారుచేశారు. 32 మంది వంటమేస్త్రీలు 4,500 గంటలపాటు కష్టపడి వండి వార్చిన చాక్‌లెట్ ముద్దను పాత ఇటలీ ప్రాంతీయవాతావరణం ఉట్టిపడే ఊరి దృశ్యంగా తీర్చిదిద్దారు. అందులో గొర్రెలు, జంతువులు, కొంపలూ-జనాలు, కొండలూ-గుట్టలు, చెట్లూ-చేమలు తదితర వందకు పైగా బొమ్మలను వైట్, బ్రౌన్, స్లఫ్ కలర్ చాకో క్రీమ్‌తో చేశారు. ఇటలీలోని నేపిల్స్ పట్టణంలో తయారైన ఈ చాక్లెట్ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మహాచాక్లెట్. మళ్ళీ ఇంతటి ఘనమైన చాక్లెట్ తయారుచేయమన్నా చేయలేనంతటి గొప్ప చాక్లెటని సదరు నలభీముల హెడ్‌కుక్ అంటోనియా కాస్టల్డో అంటున్నాడు. ఇంత అందమైన చాక్లెట్‌ని తినేదెట్లాగబ్బా అని ఊరుకుంటే లాభంలేదు మరి. తినకపోతే పారేయాల్సి వస్తుంది కదా !

'దొంగదెబ్బ తీయడం' అంటే ఇదేనేమో!

కథల్లో కథానాయికతో మైమరచి మాటాడుతున్న కథా నాయకుడిని వెనుకనుంచి సముద్ర కెరటం వచ్చి తడపడం వంటిదికాదు

అసలయిన దొంగదెబ్బ, అర్థంగాని దొంగదెబ్బ, అనుభవంలో లేని దొంగదెబ్బ... ఈ సునామీ!

భూమి సంక్షోభానికి గురై భూకంపం రావడం, అది కూడా సముద్రగర్భంలో రావడం, దీనికి సముద్రుడు తోడుకావడం, అందులోనూ రెండువేల కిలోమీటర్ల దూరంలో మొదలవ్వడం, మనతీరాన్ని ప్రభాతసమయాన తాకడం, అది కూడా ఆదివారం కావడం... దొంగదెబ్బ కాదా?

నాగనూరి వేణుగోపాల్

అసలేమి జరిగిందో బోధపడేలోపు... జరగాల్సింది జరిగిపోయింది. మృతదేహాలను తవ్వుకోవడం లాంటిదే మిగిలింది. సైన్స్ 'పోస్ట్‌మార్టమ్' మాత్రమే ఇపుడు మనం చేయగలిగింది!

ఈ అనుభవానికి సంబంధించి మనకు ప్రతిదీ కొత్తే! దాంతో మనకు కొత్త పదం పరిచయమైంది. అదే TSUNAMI నిజానికి దీన్ని ఎలా పలకాలో కూడా తెలియదు. అందువల్లనే తొలిరోజు పత్రికల్లో దీన్ని TSOO-NAH-MEE అని పలకాలని కూడా సూచించారు. ఒక ఎకాలజి, ఎన్విరాన్‌మెంట్ డిక్షనరీలో TSU NAH MEE అని సూచించారు. ఇవి ఎలా ఉన్నా ఎక్కువ మంది ఎలావాడితే అలా అలవాటు పడిపోవడం సహజం. నలుగురితోపాటు నారాయణ అంటూ మనం కూడా 'సునామీ' అని అంగీకరిద్దాం.

TSUNAMI పదాన్ని 1963లో అంతర్జాతీయంగా శాస్త్ర ప్రపంచం ఆమోదించింది. నిజానికి ఇది రెండు జపనీస్ భాషాపదాల మేళవింపు. TSU అంటే హార్బరు, NAMI అంటే కెరటం. ఈ రెండింటి కలయికే సునామీ. పర్యావరణానికి సంబంధించిన నిఘంటువు TSUNAMI ని యిలా నిర్వచిస్తుంది. Wave ceaused by an earthquake Under the sea, which moves rapidly across the surface of the sea and becomes very large when it touch shore. సముద్ర గర్భంలోని భూకంపం కారణంగా జనించిన కెరటం చాలా వేగంగా ప్రయాణించి, తీరాన్ని తాకే సమయంలో పెనురూపాన్ని ధరించడాన్ని సునామీగా నిర్వచించవచ్చు. వీటిని సాధారణంగా కెరటాలు, అలలు అని పేర్కొన్నా, వాటికి ఆటుపోటులతో సంబంధంలేదు. ఇవి సిస్మిక్ సముద్రపు అలలు. మామూలు అలలు పదిసెకన్ల వ్యవధిలో తీరాన్ని తాకుతూవుంటాయి. ఈ అలల తరంగదైర్ఘ్యం 150 మీటర్ల దాకా ఉంటుంది. అయితే సునామీ తరంగ దైర్ఘ్యం 100 కిలోమీటర్లు కూడా వుండవచ్చు. సునామీల మధ్య వ్యవధి ఒక గంటకూడా ఉండవచ్చు. సునామీల శక్తి చాల ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రమాదం కూడా చాలా ఎక్కువ. ఆదివారం ఉదయం సంభవించిన సునామీల శక్తి 30,000 అటమిక్ బాంబులశక్తి కన్నా ఎక్కువని హైదరాబాదుకు చెందిన సిస్మోలజిస్టు డా॥బి.కె. రస్తోగి పేర్కొంటూ వుండగా, ఆ శక్తితో లక్షమంది జనాలు 670 సంవత్సరాల పాటు జీవనం సాగించవచ్చని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఎమ్. సుబ్రమణ్యం అంటున్నారు.

భూకంపం + సముద్రం = సునామీ

ఎవరు ఎలా వివరించినా మనకు తేలిగ్గా బోధపడే విషయం ఒకటే... సునామీల శక్తి చాలా చాలా ఎక్కువనీ, ఫలితంగా ప్రమాదం కూడా చాలా ఎక్కువనీ! అయితే మరింతగా అవగతం చేసుకోవాలంటే భూకంపం గురించి గుర్తుచేసుకోవాలి. లేదా సముద్రగర్భంలో సంక్షోభం గురించి తెలుసుకోవాలి. సముద్రగర్భంలో మూడు రకాల సంక్షోభాలు సునామీలను సృష్టించగలవు. అగ్ని పర్వతాలు పేలడం, భూకంపాలు రావడం లేదా భూమి కూలిపోవడం కారణంగా సముద్రగర్భంలో సంక్షోభం వస్తుంది.


ఉప్పెనలో మరణించిన వారి మృత దేహాలు

ఇలా విడుదలయిన శక్తి సముద్రం గుండా అంతర్గతంగా పయనిస్తుంది. ఇది నిజంగా దొంగదే! సునామీ బయలుదేరి తీరంవైపు - సముద్రగర్భంలో పయనిస్తూ ఉంటుంది. కానీ సముద్రతలం మీద సునామీపైనే మనం పడవలో ప్రయాణించినా తెలియదని హాంగ్‌కాంగ్ అబ్జర్వేటరీ శాస్త్రవేత్త వూంగ్ వింగ్‌టక్ వివరిస్తారు. కానీ సముద్రతీరం దగ్గరికి రాగానే విశ్వరూపం ధరిస్తుందీ సునామీ. ఆదివారం తాకిన సునామీ ఆరేడు మీటర్ల ఎత్తున, సగటున గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేసిందని ఇప్పుడు వివరిస్తున్నారు. సునామీ తీరం తాకే ముందు సముద్రం లోపలికి వెళుతుంది. ఇక ముందుకు రావడంతో ప్రళయరూపం ధరిస్తుంది.

ఆదివారం సుమత్రాదీవుల అఖాతంలో జన్మించిన భూకంపం తీవ్రత రిక్టర్‌స్కేలు మీద 8.9గా నమోదు అయ్యింది. 1900 సంవత్సరం నుంచి ఇది ఐదవ అతిపెద్ద భూకంపం అని అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే శాస్త్రవేత్తలంటున్నారు. ఉదయం 6.29 గంటలకు సుమత్రా అఖాతంలో మొదలైన భూకంపం మన ఆంధ్రతీరం తాకడానికి దాదాపు 10 నిమిషాలు తీసుకుంది. విశాఖపట్నంలో దాదాపు 8 నిమిషాలుపాటు భూప్రకంపనలు గమనించారు. సంక్షోభ కేంద్రం సుమత్రాదీవుల అఖాతంలో ఉన్నా... ప్రకంపనలు భూగర్భంలోంచి ప్రయాణం చేస్తాయి. దీనివేగం సునామీ వేగంకన్నా ఎక్కువ. సుమత్రా నుంచి సునామి ప్రయాణం చేయడానికి దాదాపు రెండు గంటలు తీసుకుంది. ఈ తేడా ఎందుకని సందేహం రావచ్చు. మెరుపు మెరిసిన కాసేపటికి ఉరుము వినబడుతుంది. ఎందుకు? మెరుపుకాంతి వేగంతో ప్రయాణంచేస్తే, ఉరుము ధ్వనివేగంతో పయనిస్తుంది. ఈ రెండింటి తేడా అదే! అలాగే ఇక్కడ కూడా! సునామీలు గంటకు వెయ్యి కిలోమీటర్లు ప్రయాణం చేసినా భూకంపం వేగంతో చూస్తే చాలా తక్కువ. ఇది

ఈ భూమికెన్ని ప్రమాదాలో...!!!



అనేక లక్షల ఏళ్ళ పరిణామాల్లో ఈ భూమి ఇలా ఏర్పడింది. అనేక పొరలు పొరలుగా ఈ భూమి రూపెత్తింది. ఈ పొరల్లో ఎన్నో రకాల కంపనల్ని దాచుకుంది. భూగోళంలో 72 శాతం నీరు, కేవలం 28 శాతం భూభాగం. ఈ భూభాగం 6 విడివిడి ఖండాలు(ప్లేట్స్)గా ఉన్నాయి. అవి ప్రయాణిస్తూ... ఒకదానినొకటి ఢీకొంటూ...అనేక రకాల ప్రమాదాలకు, విపరిణామాలకు దారితీస్తున్నాయి. ఆ ప్రమాదాలు 1. భూకంపాలు, 2. వాల్కొనోలు(అగ్నిగుండాలు), 3. సునామీలు, 4. లాండ్ స్లైడ్స్, 5. అంతుపట్టని ఇంకొన్ని రకాల విపత్తులు అని ఖగోళశాస్త్రజ్ఞులు వర్గీకరిస్తున్నారు.

పది, పదిహేను రెట్లు దాకా అధికం.

సుమత్రా దగ్గరే ఎందుకు?

సముద్రగర్భంలో మూడు రకాలుగా భూమి సంక్షోభానికి గురికావచ్చని ఇంతకుముందు చర్చించుకున్నాం. అందులో నేల చొచ్చుకుపోవడం ఒకటి. హిందూమహాసముద్రంలో ఒకే ఒక అఖాతం వుంది. అదే సుమత్రా అఖాతం. ఈ అఖాతంలోకి నేల చొచ్చుకుపోవడంతో ఆదివారం ఉదయం భూకంపం సంభవించింది. నిజానికి భూమి కదలడం అనేది కొత్తదికాదు. ఇది అవిచ్ఛిన్నంగా జరుగుతూ ఉంటుంది. ఖండాలు అలాగే ఏర్పడుతున్నాయని శాస్త్రజ్ఞులు వివరిస్తున్నారు. ఇప్పటికీ భారత ద్వీపఖండం ఉత్తరదిశగా కదులుతూనే ఉంది. ఈ కదలికల కారణంగా ఢీ కొట్టుకోవడాలు, చొచ్చుకు పోవడాలు సహజం. అందుకే హిమాలయాలు, ఈశాన్య, ఉత్తర రాష్ట్రాల్లో భూకంపాలు తరచూ వస్తుంటాయి. దక్షిణ భారతదేశం సాపేక్షంగా నిలకడ అయ్యింది. అయితే ఉత్తర ప్రాంతంలో భూకంపాలు వస్తే దక్షిణ ప్రాంతంలో కూడా భూకంపాలు వచ్చే అవకాశం ఉంది.

హిందూమహాసముద్రంలో ఒకే ఒక అఖాతం ఉండి సునామీలకు ఆస్కారం ఉండగా, పసిఫిక్ మహాసముద్రం బేసిన్‌లో క్రియాశీలకమైన అగ్ని పర్వతాలు అత్యధికంగా ఉన్నాయి. పసిఫిక్ మహాసముద్రం పైకి ప్రశాంతంగా ఉన్నా, అంతర్గతంగా భూమి సక్రియాత్మకంగా ఉంది. అందువల్లనే పసిఫిక్ మహాసముద్రాన్ని 'రింగ్ ఆఫ్ ఫైర్'గా వ్యవహరిస్తారు. హవాయి ద్వీపాల్లో సునామీలు అత్యధికంగా వస్తున్నాయి. నూటికి 90 సునామీలు హవాయి ద్వీపంలోనే వస్తుంటాయి. 1819 నుంచి హవాయి ద్వీపంలో 100పైగా సునామీలు వచ్చివుంటాయి. సుమత్రా దీవుల అఖాతంలో వచ్చిన భూకంపం ఎలా రెండువేల కిలోమీటర్లు పయనించగలిగింది అని ఆశ్చర్యం కలుగవచ్చు. ఇందులో ఎంతమాత్రం ఆశ్చర్యం లేదంటున్నారు శాస్త్రవేత్తలు. చిలీ, పెరూ, మెక్సికోలలో జనించిన భూకంపం సునామీగా మారి 14,000 కిలోమీటర్లు ప్రయాణంచేసి జపాన్ తీరాన్ని తాకిన దృష్టాంతాలు ఉన్నాయని తెలుసుకున్నారు.

హిందూమహాసముద్రంలో సుమత్రా అఖాతంలో బయలుదేరిన సునామీ ప్రభావం ఇండోనేషియా, మలేషియా, అండమాన్ నికోబారు దీవులు, కంబోడియా, వియత్నాం, థాయ్‌లాండ్,


సముద్ర తీరంలో మహిళ మృతదేహం

శ్రీలంక, లాహోస్, మయన్మార్, భారతదేశం, మాల్దీవుల దాకా వ్యాపించింది.

నాగపట్నం వర్సెస్ విశాఖపట్నం

సునామీ ప్రభావం పరిశీలిస్తే భారత తూర్పుతీరంలో రకరకాలుగా ఉంది. తమిళనాడు తీరంలో అత్యధికంగా ఉంది. ఇది రెండు విషయాలపై ఆధారపడి ఉంది. ఒకటి దిశ. ప్రభావం నేరుగా ప్రయాణం చేసినపుడు ఎదురుగా వున్న తీరం మీద సహజంగానే అధికంగా ఉంటుంది. రెండవది తీర ప్రాంతపు నైసర్గిక స్వరూపం. సునామీ లోతైన సముద్రం నుంచి బయలుదేరి, సముద్రతీరంలో అంతగా లోతులేని నీళ్ళలో ప్రవేశిస్తుంది. ఫలితంగా రూపంలోనూ, ప్రవర్తనలోనూ మార్పు వస్తుంది. సునామీ వేగం నీటి లోతుపై ఆధారపడి ఉంటుంది. తీరం దగ్గర నీటి లోతు తగ్గగానే వేగం తగ్గుతుంది. కానీ శక్తి తగ్గదు. అంతకుమించి అల ఎత్తు బాగా పెరుగుతుంది. శక్తివంతమైన సునామీ ఎత్తయిన అలగా వచ్చి తీరాన్ని కబళిస్తుంది.

గత ఆదివారం వచ్చిన సునామీ పోకడ చూస్తే... మచిలీపట్నం, చెన్నపట్నం, నాగపట్నంలలో ఒక రకంగా ఉండగా విశాఖపట్నంలో మరో రకంగా ఉంది. కారణం ఏమిటి? మద్రాసు మెరీనా బీచ్‌లో ప్రభాత సమయపు నడక సాగించేవారు అలా సునామీ వాతపడటం ఏమిటి? అలాగే మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో పౌర్ణమి సముద్ర స్నానాలకొచ్చిన వారు దీనికి గురయ్యారు. నాగపట్నం గురించి చెప్పవలసిన పనిలేదు. అసలు ఆనవాలు లేదనే రీతిలో కబళింపు సాగింది. తేడా ఎందుకు? తీరప్రాంతపు నైసర్గిక స్వరూపం! మచిలీపట్నం, చెన్నయ్ తీరాల్లో సముద్రం లోతుగా ఉండదు. అదే విశాఖపట్నం ఆర్కే బీచ్ దగ్గర సముద్రం లోతుగా ఉంది. లోతు ఎక్కువ ఉన్నపుడు సంబాళించుకునే అవకాశం ఉంది. పైపెచ్చు విశాఖపట్నం డాల్ఫిన్స్‌నోస్ సునామికి ఎదురొడ్డి నిలిచిందని ఇప్పుడు శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. మెరీనా బీచ్ వెంటనడిచేవారు సునామీని గమనించి పరుగులు తీసినా ఎక్కడికి వెళ్ళగలరు? సోమవారంనాటి 'హిందూ' దినపత్రిక ప్రచురించిన తొలిపుటలోని రంగుల ఫోటోను గుర్తుకు తెచ్చుకోండి! వేటాడుతున్న ప్రకృతిలాగా అది దర్శనమిస్తుంది! అనంతమైన ప్రకృతి ముందు మనిషి ఎంత అంగుష్టమాత్రుడో కూడా ఇది విశదం చేస్తుంది!

భూమి ఖండాలు(ప్లేట్స్), వాల్కనోలు, అగ్నిగుండాలు



వినాశనం విస్తృతి ఎంత?

ఈ వ్యాసం రాసే నాటికి అందిన సమాచారం ప్రకారం దాదాపు ఎనభైవేల మంది గతించి ఉండవచ్చని అంతర్జాతీయ వార్తా సంస్థలు పేర్కొంటున్నాయి. అనధికారికంగా లక్షన్నరపైనే ఉండొచ్చని కూడా తెలుస్తోంది. జన నష్టమే ఇంతవున్నపుడు మిగతా నష్టం మాటేమిటి? నాగపట్నంలాంటి చోట వందలాది శవాలను ఒకే గొయ్యిలో ఖననం వంటి దృశ్యాలు గుర్తుకు తెచ్చుకుంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇది ప్రమాదం పోస్టుమార్టమ్ మాత్రమే. వివరాల్లోకి వెళితే మృతదేహాలు లభ్యమవుతాయి. చెన్నయ్ దగ్గర కల్పక్కం అణుకేంద్రం అయినా, నాగపట్నం దగ్గరి పక్షుల అభయారణ్యం అయినా సునామీకి ఒకటే! ఇలా పరిశీలించిన కొద్దీ వినాశనం విస్తృతి బోధపడుతుంది. దీనికి చలించని వారుండరు. భారత రాష్ట్రపతి 2005 నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం లేదని, సునామీ మృతులకు గౌరవార్థం, నష్టపోయిన వారికి ఓదార్పుగా ఈ నిర్ణయమని ఎ.పి.జె. అబ్దుల్‌కలాం ప్రకటించారు!

భారత భూభాగానికి సునామీలు కొత్తకావచ్చు. కానీ క్రీ.శ.365 జులై 21న వచ్చిన సునామీ అలెగ్జాండ్రియా, ఈజిప్టు ప్రాంతాలను తీవ్రంగా నష్టపరిచింది. 1775లో పోర్చుగల్, స్పెయిన్, మొరాకో, 1883లో సుమత్రా, 1896లో జపాన్, కాలిఫోర్నియా ఇలా ఈ జాబితా సాగుతుంది. ఇటీవల సునామీ కంటే ముందు 1998 జులై 17న పాపువా, న్యూగినియా తీరంలో సంభవించింది. మనకు మాత్రం ఈ అనుభవం సరికొత్తది. సునామీ విషయంలో భూకంపం రావడానికి ముందు గుర్తించలేం. చిన్న భూకంపాలు కూడా సునామీలను సృష్టించగలవని అంటున్నారు శాస్త్రవేత్తలు. అలాగే హిందూమహాసముద్రంలో చిన్నచిన్న సునామీలు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల ఇప్పుడు సునామీల గురించి కూడా అప్రమత్తం కాకతప్పదు. ఇటీవల "వెస్ట్ కోస్ట్ అలాస్కా సునామీ వార్నింగ్ సెంటర్" అనే కేంద్రం కాలిఫోర్నియాలో ఉంది. నేటి సునామీ గురించి ఎప్పటికప్పుడు సమాచారం వారి వెబ్‌సైట్ ద్వారా తెలియపరుస్తోంది.

1968లో ఇంటర్నేషనల్ ఓషనోగ్రఫిక్ కమిషన్ ఏర్పడింది. సునామీలను గుర్తించే వ్యవస్థ కోసం కృషి జరుగుతోంది. ఇందులో చాలా దేశాలు సభ్యులుగా ఉన్నాయి. సునామీ స్వరూప స్వభావాలను అధ్యయనం చేయడం, వాటి రాకను ముందుగా గుర్తించడం మన ముందున్న సవాలు. సునామీ వార్నింగ్ సిస్టమ్ రూపొందించడం అంతకష్టం కాదని కూడా తెలుస్తోంది. కష్టమైనా, సులువైనా ఎదుర్కోకతప్పదు. లేదంటే ఇలాంటి దొంగదెబ్బలకు బలికాక తప్పదు! ✤





సునామీ ప్రభావం, దాని లక్షణాలు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోబోతున్నాం అనే విషయాలను భూమికి సంబంధించిన అనేక విషయాలపై పరిశోధనలు చేస్తున్న నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ) డైరెక్టర్, ప్రఖ్యాత సైంటిస్ట్ ఆర్.కె.చద్దా తో ప్రజాశక్తి ఇంటర్వ్యూ.

సునామీలపై పరిశోధన చేపడతాం

సునామీ రావడానికి కారణం ఏమిటీ ?

సముద్రపు అడుగుభాగంలో భూమిలో వచ్చే కదలికల వల్ల ఈ సునామీలు వస్తుంటాయి. ఇవి ఎక్కువగా పసిఫిక్ మహాసముద్రంలో వస్తుంటాయి. ఆసియాలో సుమత్రా దీవులు, అండమాన్ నికోబార్ దీవుల మధ్య ఇవి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

వీటిని ముందుగా గుర్తించలేమా?

గుర్తించలేము. ఎందుకంటే వాతావరణంలో వచ్చే మార్పులను మేఘాల్లో జరిగే మార్పులను బట్టి గుర్తించవచ్చు. దీని వల్ల ముందుగానే హెచ్చరికలు జారీ చేయవచ్చు జాగ్రత్త పడవచ్చు.

వీటి ప్రభావం ఎలా ఉంటుంది?

సునామీ అంటే సముద్రం అడుగుభాగంలో వచ్చేది. దీని వల్ల భూభాగంపై నివసించే వారికి ఎటువంటి నష్టమూ వుండదు. నష్టం వచ్చిందంటే దాని తీవ్రత తీరానికి తాకి అక్కడ ఉన్న ప్రాంతాలపై పడటం వల్లే డిసెంబర్ 26న వచ్చిన సునామీ అత్యంత ప్రచండమైంది. గంటకు రెండువేల కిలోమీటర్ల వేగంతో పయనించింది. అక్కడ 6.26 గంటలకు వస్తే రెండు గంటల్లో మనదేశానికి చేరుకున్నాయి. దీని ప్రభావం వారం వరకు ఉండవచ్చు, పదిహేనురోజులు, నెలా, ఆరు నెలలు చెప్పలేము. అంత ప్రచండమైంది.

ఎన్ని మ్యాగ్నిట్యూడ్స్ ఉంది?

తొమ్మిది మ్యాగ్నిటూడ్లు ఉంది. భూమిపై ఆరు మ్యాగ్నిట్యూడ్లు వస్తేనే భుజ్, లాతూర్ లాంటి ప్రాంతాల్లో పరిస్థితి ఎలా అయ్యిందో తెలిసిందే కదా.

ఇకముందు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

సునామీని గుర్తించే విధంగా పరిశోధనలు జరపనున్నాం. దీనికి ప్రభుత్వం కూడా సుముఖంగానే ఉంది. దీనికోసం టైడ్ గేజెస్, సునామీ వార్నింగ్ సిస్టం ప్రవేశపెట్టేందుకు పరిశోధనలు చేస్తున్నాం. పసిఫిక్ సముద్రంలో ఎక్కువగా వస్తుండటం వల్ల అమెరికా ఆ దిశలో ప్రయత్నాలు ప్రారంభించింది. కొంత విజయం సాధించింది. మనం కూడా అక్కడ నుండే దీనిని తీసుకోవాలి. దీని కోసం ప్రయత్నిస్తున్నాం.

సునామీకి కారణమైన భూకంపం ఎక్కడ వచ్చింది?

ఇండోనేషియాలోని సుమత్రా దీవులు, అండమాన్ నికోబార్ దీవులు, బర్మా,థాయ్‌లాండ్ దీవుల వద్ద ఇండియన్ ఫలకం, యూపియన్ ఫలకంలోని బర్మా, అండమాన్ ఫలకాన్ని ఢీ కొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందువల్లే ఈ ప్రాంతాల్లో సునామీలు వచ్చేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వచ్చిన సునామీ కూడా అక్కడే ప్రారంభమైంది. ఇది భూమిలో పదికిలోమీటర్ల లోతున వచ్చింది. ఇదే భూమిపై వస్తే దాని ప్రభావం ఏ విధంగా ఉంటుందో చెప్పడానికి నా దగ్గర అయితే పదాలు లేవు. వందశాతం పూర్తిగా నాశనమై ఉండేది.

దీని వల్ల మన రాష్ట్రంపై ఎటువంటి ప్రభావం ఉంటుంది?

మనరాష్ట్రం కొంత సేఫ్టీజోన్‌లో ఉంది. హిమాలయాల్లో భూకంపం వస్తే మాత్రం మనరాష్ట్రంపై కూడా పడే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ వచ్చినా ఇండివిడ్యువల్ బిల్డింగ్స్(స్వంతగృహాలు)పై ప్రభావం కొంత తక్కువగా ఉంటుంది. ఆలోచించాల్సిందల్లా పెద్దపెద్ద అపార్టుమెంట్ల గురించే. ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో చూడండి ఎంత పెద్ద అపార్టుమెంట్లు కడుతున్నారో? వీటిల్లో చాలా వరకు ఇంజనీరింగ్ ప్లానుకు అనుగుణంగా లేనివి ఎక్కువగా ఉంటున్నాయి. వాటిని నిర్మించే కాంట్రాక్టర్ల గురించి చెప్పనవసరం లేదు. ఇటువంటి అపార్టుమెంట్లల్లో వందలాది మంది ఉంటున్నారు. ఒకవేళ హిమాలయాల్లో వచ్చిన భూకంప ప్రభావం నగరంమీద పడితే ముందు నష్టపోయేది ఆపార్టుమెంట్ల వాళ్లే.

ఇంటర్వ్యూ : వల్లభనేని సురేష్, సిటీడెస్క్, హైదరాబాద్

ఎందుకిలా మారావు సంజూ...

ఆర్. ప్రవీణ్ కుమార్

సంజయ్ బ్రాడ్‌వేలోని హేవీ ట్రాఫిక్‌లో సైతం ఒడుపుగా కారు డ్రైవ్ చేసుకుంటూ హడావృడిగా తన అపార్ట్‌మెంట్ చేరుకున్నాడు. కారు దిగకుండానే రిమోట్‌తో గ్యారేజ్ ఓపెన్ చేసి కారు పార్కింగ్ చేసి పరుగు లాంటి నడకతో తన ఫ్లాట్‌కొచ్చి కీసెతో డోర్ ఓపెన్ చేశాడు సంజయ్.కె.ఒబ్బిడాల... అమెరికాకు రాక ముందుటి ఒబ్బిడాల సంజీవ కుమార్. సంజయ్ డోర్ తెరిచాడో లేదో......

"డియర్ సంజూ..." ఆటోమేటిక్‌గా డిజిటల్ సీడి ప్లేయర్ ఆన్ అయి తన లైఫ్ పార్ట్‌నర్ భ్రమర గొంతు వినపడుతోంది.

"...నేను చాలా రోజులుగా నీతో చెప్పాలనుకున్న నాలుగు ముక్కలు ఈ సీడీలో రికార్డు చేశాను. సారీ, నాతో ప్రత్యక్షంగా మాట్లాడేందుకు, కనీసం 'భోంచేశావా' అని కూడా అడిగేందుకూ నీకు తీరికలేదు. నువ్ ఇంటికి రాగానే ఏ మాత్రం సమయం చిక్కినా హరిప్రసాద్ చౌరసియా 'పీస్ ఆఫ్ మైండ్' వినేవాడివి. ఇప్పుడు అదీ లేదు. అందుకే ఈ సిడీలో రికార్డ్ చేసి ఇందులో పెట్టా. నువ్వొచ్చి డోర్ లాక్ తీయగానే ఆన్ అయ్యేట్లు ఎరేంజ్ చేశా. ఇప్పుడు తప్పక నన్ను వింటావ్. ఐయాం సారీ సంజూ.

నువ్వు రోజురోజుకీ ఎందుకలా మారుతున్నావ్. నీలో వస్తున్న మార్పుని నువ్వు గమనించట్లేదు. ఎందుకంటే దానిని ఆహ్వానించింది నువ్వే కాబట్టి.

ఒక్కసారి మన గత జ్ఞాపకాలను గుర్తు చేసుకో.

భీంసేన్ జోషీ గంభీరస్వరం ఉదయపు రాగాల్ని వెదజల్లుతున్న క్షణంలో ఓ తెల్లవారుజామున నీ నుంచి ఫోన్...

* * *

'గుడ్మార్నింగ్, అప్పుడే నిద్ర లేచావా?'

'ఊ.. రోజూ ఎనిమిదింటికి గానీ లేవను. ఈ రోజెందుకో తొందరగా లేవాలన్పించింది. స్నానం కూడా అయిపోయింది. మనసెంత ప్రశాంతంగా ఉందో తెలుసా..'

'ఎలా ఉంది?'

'కొన్ని భావాలను వ్యక్తపరచలేం సంజూ, కేవలం అనుభవించడం, మనసులో దాచుకోవడం తప్ప.. వాటిని ఆవిష్కరించే ప్రయత్నంలో భావసాంద్రత తగ్గి పదాలు పేలవంగా కనిపిస్తాయి. అన్నట్లు ఇప్పుడు నువ్వు ఎక్కడున్నావ్?'

'అరకు వ్యాలీ అందాల నడుమ... కాంతి

దీపంలా వెలుగొందుతున్న పున్నమి రెస్టారెంట్ ఒడిలోంచి'

ఎంతమంచి పదాలు.. ఎంత భావుకత? నీకు తెలుసా... సంజూ, నిన్ను నాకు ఆప్తుణ్ణి చేసింది భావుకతే. సరే ఏం చేస్తున్నావ్ అక్కడ?'

'సౌత్ ఇండియన్ సెమినార్ ఒకటి జరుగుతోంది.. దానికి అటెండ్ కావడానికి వచ్చాను. ముందు నేనడిగింది చెప్పు.. ఎలా ఉన్నావ్? ఐ మీన్ ఏ డ్రెస్‌లో?'

'లైట్ పింక్ సల్వార్... బ్లాక్ చున్నీ'

'హెయిర్స్'

'లూజ్, ఎబోవ్ ద షోల్డర్'

'బొట్టు'

'బ్లాక్ స్టిక్కర్... అవును ఇవన్నీ ఎందుకడుగుతున్నావ్?'

'తర్వాత చెబుతాను. ఉంటాను, హేవ్ ఎ నైస్ డే'

* * *

నువ్వెందుకడిగావో మూడవ రోజు నా బర్త్‌డేనాడు నువ్విచ్చిన గిఫ్ట్ చూస్తే తెలిసింది. ఎంత అద్భుతంగా గీశావంటే.. దానిని చూసినప్పుడల్లా నేనింత అందంగా ఉన్నానా? అని ఇప్పటికీ ఆశ్చర్యపోతుంటాను తెలుసా.. అప్పుడే తెలిసింది, నువ్వో అద్భుత చిత్రకారుడివని. వేనవేల చామంతి పూరేకులు పియానో మెట్ల మీద కురుస్తున్నంత ఆనందం.

అలాంటిది ఎలా మారిపోయావు సంజూ. ఒక్కసారి గుర్తు చేసుకో.. నీవాళ్లను, నా వాళ్లనీ కాదని మనిద్దరం పెళ్లి చేసుకుని హైదరాబాద్‌లో రెండేళ్లపాటు ఓ ఇరుకు అద్దె కొంపలో బతికిన రోజుల్ని. ఎంత అందంగా జీవించాం? మన ఇంటికి ఎవరెవరు రావాలి? ఎవరు ఏ పనిచేయాలి? ఇద్దరం కలిసి డిసైడ్ చేసేవాళ్లం. ఆఖరుకు టీ స్పూన్‌ను కూడా ఇద్దరం కలిసే కొనేవాళ్లం గుర్తుందా? బతుక్కి అర్థం చెప్పిన రోజులవి... కాదంటావా? ఒంటరితనం ఎంతబాధాకరమో నీకు తెలీదు. ఈ అమెరికా అందుకు మినహాయింపేమీ కాదు.

'నువ్వు థేమ్స్ నదిలా వరవళ్లు తొక్కుతుంటే, నేను లండన్ బ్రిడ్జిలా చూడనీ... నువ్వు మందాకినిలా గలగలా నవ్వుతుంటే, అలకానందలా అలకించనీ' అన్నది నువ్వేనా.. అలాంటిది ఇలా ఎందుకు మారిపోయావు? అమెరికాకు వచ్చిన కొత్తలో మనం, భరద్వాజ్ కుటుంబం అందరం కలిసినప్పుడు, న్యూజెర్సీ 'హాలిడే హిల్స్'లో పాటలుపాడే గొర్రెల కాపరుల్ని చూయించి, రిథమ్ కలపమని అన్నవాడివి. 'ఈ పాటల్నే కాదు, ఇండియాలోనూ ఇలా షెపర్డ్ పాడే పాటలను రికార్డు చేసి క్యాసెట్లుగా అమ్మితే, పిచ్చిగా కొంటారు' అని ఇప్పుడంటున్నావంటే నీలో బిజినెస్‌థాట్ ఎంతలా ఎదిగిపోయిందో చూశావా? కాన్వాస్‌ను నేలపై పరిచి, ఇద్దరం చేతుల్తో రంగులద్దేవాళ్లం. వచ్చే అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్‌పై ఓ కొటేషన్ రాసి గోడపై అతికించేవాళ్లం గుర్తుందికదూ. ఇప్పుడు ఇంటిని చూశావా... ఓ గ్లోబలైజేషన్ ప్రమోటింగ్ సెంటర్‌లా ఎలా మారిపోయిందో ! ఫ్రంట్‌రూంలో వేసిన నా పోశ్చర్ తీసేసి, 'థింక్ గ్లోబల్, యాక్ట్ లోకల్' అంటూ మరో విభజించి పాలించే సూత్రీకరణను ఇంటర్నేషనల్ ప్రమోటర్ ఎవడో మల్టీకలర్‌లో ఇచ్చిన వాల్‌సెట్‌ను అతికించేంతగా మారిపోయావు నువ్వు తెలుసా?

మనల్ని హైదరాబాద్ నుంచి అమెరికా తీసుకొచ్చి భరద్వాజ్ తప్పుచేశాడో, లేదో నాకు తెలీదు. కానీ, వచ్చి మనం చాలా పెద్ద తప్పు చేశాం. ఎన్రాన్ మూతపడగానే ఇండియా వెళ్లిపోయిన భరద్వాజ్ ఎంత అదృష్టవంతుడో. గోరింటాకు పెట్టుకోవడానికి, ట్యాటూ వేసుకోవడానికీ ఉన్నంత తేడా ఉంది సంజూ... ఇండియాకు, ఇక్కడికి.



శీతాకాలపు చలిరాత్రి ఒకే శాల్‌లో ఇద్దరం ఒదిగి, ట్యాంక్‌బండ్ మీదా, 'భగీరథి'లో కూర్చుని నీటి మీద వెన్నెల ముద్రలను చూస్తూ గడిపిన రోజుల్ని ఎలా మర్చిపోయావు?

ఆ "సెప్టెంబర్ 11" తర్వాత నీలో ఎన్నిమార్పులొచ్చాయో.. నువ్వెంత మారిపోయావో తెలుసా సంజూ! నీకు తెలీకుండానే ఓ వర్ణంపై నీకెందుకంత కసి ఏర్పడింది? మరిచావా! మనకు హైదరాబాద్‌లో నీడను, ఆధారాన్ని ఇచ్చి, బతుక్కు పచ్చదనాన్నిచ్చిన జావేద్‌ను మరిచిపోయావా?

గిరిజన తెగల మీద డాక్యుమెంటరీ ఫొటోగ్రఫీ చేసింది నువ్వేనా? పల్లెల మీద, పల్లెల్లో బతుకుచీకటిలో ఉన్న చేతివృత్తుల మీద పెయింటింగ్స్ వేసి, ఎన్నిరాత్రులు వాళ్ల గురించి ఆలోచించావో తెలుసా. ఇప్పుడేమో... ఇలా... ఆఖరికి మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఆకలిచావులకు, ఆత్మహత్యలకు గురైన చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు 'ఇండియన్ ఆరిజిన్' సంస్థ నిర్వహించిన విరాళాల సేకరణలో నేనూ పాల్గొన్నప్పుడు నువ్వెలా ముఖం చిట్లించావు సంజూ. గ్రౌండ్ జీరోలో 'ప్రథమ వర్ధంతి' రోజున కన్నీటి తుంపరలను నేలమీద విదిల్చి.. 'బాస్టర్డ్స్..' అంటూ రోదించి, క్రోధించిన నువ్వు, అంబలి కేంద్రాల సహాయార్థం విరాళాలు సేకరించినప్పుడు 'ఇండియా ఇజ్జత్ తీస్తావా?' అంటూ నన్ను గుడ్లురిమి చూడలేదూ..?

సెప్టెంబర్11 ట్విన్‌టవర్స్ అయ్యి శకలాలు శకలాలుగా రాలిపడింది నా మనసు, శబ్దం రాకుండానే.

నువ్వు మరిచినట్లున్నావ్. ఇండియాలో గంజికేంద్రాలు ఎప్పుడోకాని అవసరం కావు. ఇక్కడ సూప్‌కిచెన్లు అనే సోకాల్డ్ ధార్మిక అన్నశాలలు రోజువారీ వ్యవహారం కాదా!

రెండేళ్లలో మన ఇద్దరం కలిసి, ప్రశాంతంగా మాట్లాడుకున్నది ఎన్నిసార్లు? కలిసి భోంచేసిందెప్పుడు? మనసారా నవ్వుకున్న సందర్భాలేవీ? 'అభీ న జావో చోడ్‌కర్, ఏ దిల్ అభీ భరానహీ..' అంటూ హమ్‌దోనోం లోని విరహగీతాన్ని నాతో పాడించుకునేవాడివి. కళ్లుమూసుకుని వింటూ చివరివాక్యంలో నాతో శృతికలిపి, నా గొంతుపై ముద్దుల ముద్రలేసేవాడివి. మనం ఇక్కడికొచ్చింది సుఖంగా బతకడానికి. ఎంత సంపాదిస్తే మాత్రం ఏంలాభం? జీవితపు స్పందనలు కోల్పోయాక?! మనిద్దరి ఏకాంతాలను హరించడంతో సరిపెట్టుకోకుండా, అడ్డుగోడలను నిర్మించిందీ ప్రపంచీకరణ. మీడియా కోడికి నిద్రమాత్రలేస్తోందది. ఎందుకీ నెత్తుటి కూడు. వీధికో లిబర్టీ ఆఫ్ స్టాచ్యూను ప్రతిష్టించుకున్నా, అమెరికాకున్న పాపపంకిలం పోదు, తెలుసా!

ఇప్పటికే నిన్ను నువ్వు చాలా కోల్పోయావు. ప్రతీ విషయాన్ని నెమలి పింఛమంత సున్నితంగా స్పృశించినట్లు చెప్పే నువ్వు ఎందుకలా బండబారావు? జీవితం గూర్చి మనం కన్నకలలకు, ప్రస్తుతం అనుభవిస్తున్నదానికీ అసలు పొంతనే లేదు.

శిలారూపితను కావడం నాకిష్టంలేదు. ఇండియా వెళ్లిపోవాలనుంది. నేను మాంచెస్టర్ నుంచి తిరిగొచ్చే లోగా నీ నిర్ణయాన్ని తెలియజేయి. అక్షరాలను మరిచిపోయావా?... ఓ కాగితంపై నీ ఆలోచనలను రాసి కబోర్డ్‌లో ఉంచిన నామ్‌ఛోమ్‌స్కీ పుస్తకంలో పెట్టు. నువ్వు, నేను కలిసే తూర్పు పవన సంగీతాన్ని వినాలనుకుంటున్నాను. నీ నిర్ణయాన్ని తెలియజేయి. నేను మాత్రం ఇండియా వెళ్లిపోవాలనే నిర్ణయించుకున్నాను. నువ్వూ వస్తావనే అనుకుంటున్నా. వస్తావనే ఆశిస్తా. నీ..... భ్రమర."

సంజయ్‌లో జరుగుతున్న స్పందనల వెల్లువ మరింత పెరగకుండా బ్రేక్ వేస్తోంది మెడలో వేలాడుతున్న సెల్. ఆ సెల్‌లోని ఏ మల్టీనేషన్ కంపెనీయో మళ్లీ మామూలు సంజయ్ కాకుండా మ్యూజికల్లీ రింగ్‌టోన్ మోగుతోంది. ఆ కాల్‌కి రెస్పాన్స్ ఇస్తాడో తన హృదయపు వీణ భ్రమర మేల్కొలుపుకి మేలుకుంటాడో... కాలం ఎదురు చూస్తోంది. ✤

మేకల మదన్‌మోహన్‌రావు

ఏడు లడ్డూలు

'దాంతో వృద్ధదంపతులలో ఆందోళన మొదలైంది. భయం పట్టుకుంది. విషయం ఇప్పటికే చాలాదూరం పోయింది. ఏదో ఒక సర్దుబాటు చెయ్యాలి' అనుకుంది భార్య.

"సరే నువ్వే నాలుగు తీసుకో. నేను మూడు తీసుకుంటాను" అని భర్తతో గట్టిగా అంది భార్య.

దాంతో శవవాహకులు 'చనిపోయిన ముసలి దంపతులు దెయ్యాలయ్యారు. మనల్ని తినాలని పన్నాగం పన్నుతున్నారు' అనుకున్నారు. భయంతో వాళ్లిద్దర్నీ అక్కడే పడేసి, పిక్కబలంకొద్దీ పరిగెత్తారు.

కాసేపట్లోనే, 'మనుషులను పీక్కు తినే దెయ్యాలు ఊళ్లో తిరుగుతున్నాయి. జాగ్రత్తగా వుండాలి' అన్న పుకార్లు బయలుదేరాయి. ప్రజలంతా భయంతో హడలిపోసాగారు. ఈ పుకార్లలో ఎంతవరకు నిజం వుందో తెలుసుకోవాలనుకున్నాడు ఆ ఊరి న్యాయాధికారి.

అందుకోసం ఇద్దరిని నియమించాడు. వాళ్లిద్దరూ భయం భయంగా బయలుదేరారు. కానీ ఆ దెయ్యాలు తమను పీక్కు తింటాయేమోనని మనసులో ఆందోళనగా వుంది. న్యాయాధికారి ఆదేశం కాబట్టి... ఎదురు చెప్పడానికి వీల్లేదు. అడుగులో అడుగు వేసుకుంటూ ఎలాగైతేనేం వృద్ధ దంపతుల ఇల్లు చేరుకున్నారు.

ఈలోగా ఆ వృద్ధ దంపతులు ఇల్లు చేరుకున్నారు. భార్య ఇంటి నిండా వున్న బొద్దింకలను చంపి, శుభ్రం చేస్తోంది. భర్త ఆమెకు సహాయం చేస్తున్నాడు. ఆమె ఒక పాత గోనె సంచిని దులిపింది. దాంట్లో నుండి బొద్దింకలు బిలబిలమంటూ పరిగెత్తాయి. "రెండు నీవైపే వస్తున్నాయి. వాటిని వదిలిపెట్టకు" అంది భార్య.

అప్పటికే ఇంటి దగ్గర్లోకి వచ్చిన ఇద్దరు వ్యక్తులూ ఆమె తమను ఉద్దేశించే అన్నదనుకుని భయంతో



రెండవ భాగం

కొయ్యబారిపోయారు. ఆ బొద్దింకలు బయటకు పారిపోవడంతో భర్త ఒక పెద్ద దుడ్డుకర్ర తీసుకుని, వాటిని తరుముతూ, "నా చేతిలోనుండి ఒక్క బొద్దింక కూడా తప్పించుకోలేదు'' అంటూ బయటకు వచ్చాడు.

''అతడు మనల్ని బొద్దింకలు అంటున్నాడు. ఇవి సామాన్యమైన దెయ్యాల్లా లేవు. ఉడాయిద్దాం పద'' అని కూడబలుక్కుని ఇద్దరూ పారిపోయారు.

వాళ్లిద్దరూ వెంట్రుకవాసిలో తప్పించుకున్న వైనం తెలిసి జనాలంతా భయకంపితులయ్యారు. ఇహ ఊళ్లో వుండటం క్షేమంకాదని తట్టాబుట్టా సర్దుకుని ఊరి జనమంతా బయలుదేరారు.

ఈలోగా జరిగిన విషయం న్యాయాధికారికి తెలిసింది. ఇక లాభంలేదనుకుని తనే స్వయంగా బయలుదేరి వచ్చాడు. ఆయన కూడా భయంగానే దంపతుల ఇంట్లోకి వెళ్లాడు. కానీ... వాళ్లు ఆయనకు లడ్డూల కథంతా చెప్పారు. జనాలు ఆ సంగతి తెలియక తమను చూసి దెయ్యాలనుకుని బెదిరిపోతున్నందుకు బాధగా వుందని వాపోయారు. ఇదంతా విన్న న్యాయాధికారి పొట్టచెక్కలయ్యేలా నవ్వాడు. తర్వాత ఒక సభ ఏర్పాటు చేసి 'దెయ్యాలూ లేవ్వు భూతాలూ లేవ్వు. మనమే పొరపాటుపడ్డాం...' అంటూ జరిగిన కథంతా చెప్పాడు. ఇదంతా తెలుసుకుని ఊరి జనం కూడా నవ్వుకున్నారు.

(అయిపోయింది)



చిన్నారి చిత్రకారులు

వి.రాజావంశీధర్, 7వ తరగతి,
ఈమని, గుంటూరు.

షేక్ మస్తాన్ వలీ, 7వ తరగతి,
రాహుల్ పబ్లిక్ స్కూల్, చీరాల.

టి.వి.కె.చైతన్య, 9వ తరగతి,
మెర్సీ హైస్కూల్, కందుకూరు, ప్రకాశం.

వీరి వీరి గుమ్మడిపండు...
వీరి పేరేమి?



గతవారపు జవాబు:
లాల్ బహదూర్ శాస్త్రి

హేయ్! ఈ వారం మీ ముందుకు వచ్చిన సైంటిస్టు తాతయ్య ఎవరో ఈపాటికే మీ చిట్టి బుర్రలో వెలిగి వుంటుంది. వెంటనే కార్డుమీద రాసి మాకు పంపితే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మా చిరునామా:

వీరివీరి గుమ్మడిపండు వీరిపేరేమి?
బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

సరైన సమాధానాలు రాసినవారు

ఎ.సాహిత్యలోహిత, 3వ తరగతి, **ఎ.మున్నా**, 1వ తరగతి, పాలకొల్లు. **బి.వనిత**, 6వ తరగతి, ఆలేరు. **డి.శైలజ**, 8వ తరగతి, సూర్యాపేట. **ఎం.బి.హబీబ**, **ఎస్.అలివేలు**, 8వ తరగతి, **ఎస్.కృష్ణ**, 4వ తరగతి, **ఎస్.లక్ష్మి**, 9వ తరగతి, వనపర్తి. **వి.రాజావంశీధర్**, 7వ తరగతి, **వి.సౌమ్య**, 5వ తరగతి, ఈమని. **కె.శ్రీతన్మయ**, 2వ తరగతి, గుంటూరు. **వి.అమ్మతల్లినాయుడు**, గంగుబూడి. **కె.ఉదయ్‌శంకర్**, 7వ తరగతి, **బి.వైఢూర్యరావు**, 8వ తరగతి, రామన్నపాలెం. **సి.హెచ్.గీతాకృష్ణ**, 7వ తరగతి, **సి.హెచ్.చిత్రాంజని**, 5వ తరగతి, కాకినాడ. **డి.శైలజ**, 8వ తరగతి, పాండ్యతండ. **టి.నృపేన్ చక్రవర్తి**, 6వ తరగతి, పిడుగురాళ్ల. **డి.శామ్యూల్**, 8వ తరగతి, యేడుగుండ్లపాడు. **ఆర్.శ్రీహర్షిత**, 7వ తరగతి, **ఆర్.నిఖిత**, 4వ తరగతి, **ఇ.ఆముక్త**, 2వ తరగతి, **ఎన్.నటరాజన్**, 7వ తరగతి, **ఆర్.రేఖ**, **ఆర్.అనుష్**, 4వ తరగతి, ఆల్వాల్. **బి.ప్రదీప్‌కుమార్**, 9వ తరగతి, **ఎస్.శివాని**, 8వ తరగతి, **డి.డేవిడ్**, **జి.సాయికృష్ణ**, 7వ తరగతి, **డి.వివేక్**, **డి.గౌతమ్**, 5వ తరగతి, హైదరాబాద్.

❄

అమ్మను చేరేదెలా!

హేయ్ పిడుగులూ...! ఇక్కడ ఓ చెట్టు వుందికదా. దానిమీద ఒక పక్షి గూడు వుంది. ఈ మధ్యే పుట్టిన బుజ్జి పక్షి ఒకటి సరదాగా చెట్టు దిగి నేల మీద నడవసాగింది. అలా బుడిబుడి నడకలు వేస్తున్న తన చిన్నారి పక్షిని చూసుకుని తల్లి మురిసిపోతోంది. ఈలోగా ఊరకుక్క ఒకటి పక్షి పిల్లను చూడనే చూసింది. దాన్ని తినడానికి ఉరుకులు పరుగుల మీద వచ్చేసింది. కానీ... మన బుజ్జి పక్షికేమో కంగారులో గూడు చేరే దారి తెలీలేదు. కొంచెం మీరు సాయం చేయొచ్చుకదా.

❄



బుట్టలో సీతాకోకచిలుక



హేయ్ బుజ్జాయిలూ... ఈ వారం మీ ముందుకు ఓ వి'చిత్రం' వచ్చిందర్రా! దాని గురించి చెప్తే మీరు తెగ ఆశ్చర్యపోతారు. నిజ్జం. ఏంటి? మా మానాన మేం చెప్పకుపోతూనే వున్నాం. మీరేమో అవేమీ పట్టనట్టు అలా వింతగా చూస్తున్నారేంటి? ఓ... హెడ్డింగ్ చదివా? బొమ్మకూ హెడ్డింగుకు సంబంధం లేదేంటా? అనా! మేం చెప్పింది కరెక్టే కదా. బుట్టలో సీతాకోక చిలుక వుంది. మీకు అలా కనిపించడం లేదా! అర్రే.. మళ్లీ చూడండి.

'మళ్లీ కాదండీ. మళ్లీ... మళ్లీ... ఎన్ని సార్లు చూసినా అంతే. సీతాకోకచిలుక బుట్ట బయట వుంది. కావాలంటే... మీరే కళ్లు పెద్దవిగా చేసుకుని చూడండి' అంటున్నారు కొందరు గడుగ్గాయిలు.

మామూలుగా చూస్తే మన కళ్లకి... బుట్ట సీతాకోకచిలుక విడివిడిగా వున్నట్టే కనిపిస్తాయర్రా! కానీ... ఈ పుస్తకాన్ని మీ కళ్లకు దగ్గరగా పెట్టుకుని చూడండి. సీతాకోకచిలుక ఏమైంది? ఎగిరి బుట్టలో వాలినట్టు కనిపిస్తుంది. కావాలంటే... చేసి చూడండి. అవునా! మరైతే ఈ వి'చిత్రం'ను మీ నేస్తాలందరికీ చెప్పండి. వచ్చేవారం మరో తమాషాకోసం ఎదురుచూస్తారుగా. ❋

వి'చిత్రం'

కాగితంతో పువ్వు చేద్దామా!

...లో... నేస్తాలూ! ఈ వారం మీకు ...గితంతో పువ్వు చెయ్యడం ...ర్పుదామనుకుంటున్నాం. ...నికి **ఏమేం కావాలంటే...** న్యూస్ ...పర్లు, గమ్‌టేప్, కత్తెర. **ఎలా ...య్యాలంటే...** ముందు బొమ్మలో ...పించినట్టు పేపర్లను పరచండి. ...డు కాగితాలను కలిపి గమ్ ...తో అతికించండి. తర్వాత వాటిని ...ల్లగా చుట్టండి. ఈ పేపర్‌రోల్‌లో ... చేతి వేళ్లు మూడు పట్టేంత స్థలం ...డాలి. ఇప్పుడు మధ్య వరకు పేపర్ ...ట్టూ చీలికలు చీలికలుగా ...త్తిరించండి. తర్వాత ఈ చీలికల ...ధ్యలో వున్న కాగితాన్ని కొంచెం ...ట్టిగా పట్టుకుని మెల్లగా పైకి ...గండి. అంతే.... చక్కటి కాగితపు ...వ్వు మీముందుంటుంది. దీన్ని ...చక్కా ఓ కుండీలో గుచ్చండి. ...డ్డానికి చాలా అందంగా ...టుంది. కానీ... నీళ్లు మాత్రం పొయ్యకండే. (ఇలా నాలుగైదు న్యూస్ పేపర్లను కలిపి కూడా పువ్వు చెయ్యొచ్చు. పెద్ద పెద్దవి తెల్లకాగితాలుంటే ఇంకా అందమైన పువ్వు తయారవుతుంది. కావాలంటే... తెల్లకాగితాలమీద వాటర్ కలర్స్‌ను వేళ్లతో చిలకరిస్తే మరింత చక్కటి పువ్వు మీ చేతిలో వుంటుంది. మరి చేసేస్తారుగా.)







మేరీ వయసు ఎంత?

ఓ తరగతి గదిలో లెక్కల మాష్టారు ఒక పిల్లవాడిని లేపి... 'నేను ఓ ప్రశ్న వేస్తాను. దానికి క్షణాలమీద సమాధానం చెప్పెయ్యాలి. సిద్ధమేనా!' అన్నారు. దానికి పిల్లవాడు సరేనన్నాడు. అప్పడు మాష్టారు 'మేరీ వయసు వాళ్ల తమ్ముడి వయస్సుకంటే రెట్టింపు వుంటుంది. అదే విధంగా వాళ్ల నాన్న వయసులో సగం వుంటుంది. మరో 22 ఏళ్లల్లో వాళ్ల తమ్ముడి వయసు వాళ్ల నాన్న వయసులో సగం అవుతుంది. ఇంతకీ మేరీ వయసు ఎంత?' అనడిగారు. దాంతో ఆ పిల్లవాడికి నిలువుగుడ్లు పడ్డాయి.

మరి మీకేమైనా తెలిస్తే చెప్పండి. ఏంటి? మీరు కూడా అంతా అలా గాలిలో లెక్కలు వేస్తున్నారు? ఎంతకీ చెప్పరేంటి? ఇంతకీ మేరీ వయసు ఎంత? తెలీదా! అయితే జవాబు చూడండి.

జవాబు

మేరీకి 22 సంవత్సరాలు (అనుకుందాం). ఎలాగంటే... మేరీ తమ్ముడికి 11 సంవత్సరాలు. వాళ్ల నాన్నకి 44 సంవత్సరాలు. మరో 22 ఏళ్లల్లో మేరీ తమ్ముడికి 33 సంవత్సరాలు వస్తాయి. అప్పడు వాళ్ల నాన్నకి 66 సంవత్సరాలు వస్తాయి. ఈయన వయసులో సగం అంటే 33 సంవత్సరాలు. సరిపోయాయి కాబట్టి మేరీకి 22 సంవత్సరాలు. సరిపోయిందా!

మీకూ పేపర్ బొమ్మలు చెయ్యడం వచ్చా?

ఫ్రెండ్స్! మీకు ప్రతివారం పేపర్‌తో బొమ్మలు చెయ్యడం నేర్పిస్తున్నాం కదా. మరి ఇలాంటివి మీకూ ఏమైనా వచ్చా? ఏయ్! వచ్చే వుంటాయి. మరైతే వెంటనే కార్డు తీసుకుని వివరంగా రాసి మాకు పంపండి. ఎంచక్కా మీ పేరు, తరగతి, ఊరుతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: **పేపర్ బొమ్మలు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు. ❋

జీవితాన్ని తిప్పిన గడియారం

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

ఆకాశం నిర్మలంగా ఉంది. వాతావరణం ప్రశాంతంగా ఉంది.

శ్రీకాకుళంలో రద్దీగా ఉన్న ఆ ప్రాంతంలో వాచీరిపేరు షాపులో పాత గడియారాల మధ్య శివకుమారి నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుని పోతోంది. కుడికన్నుకు తగిలించుకున్న భూతద్దం ఇండికేటర్ లోంచి వాచీలో చిన్న పరికరాలను అమరుస్తూ పనిలో నిమగ్నమై పోయింది.



ఏకాగ్రతతో ఏ పని చేయడానికైనా ఆమెకు ఇష్టం.

పాత గడియారం... ఎవరో ఎంతో ప్రేమగా ఎంతోకాలం నుంచి దాచుకున్నది తిరగడం లేదని తీసుకువచ్చారు. దానిని సరిచేసి తిరిగేలా చేయడానికి ఆమె కృషి చేస్తోంది. ఆ వాచీలో కొన్ని పరికరాలు అరిగిపోయాయి. వాటిని మార్చి ఆయిలింగ్ చేస్తోంది.

సాధారణంగా మరమ్మతు కోసం వచ్చిన వాచీల విషయంలో శివకుమారి వెంటవెంటనే పనులను ప్రారంభిస్తుంది. కష్టమర్లకు ఇబ్బంది కలిగించకుండా పనులు చేయడంలో ఆమెకు మంచి పేరు ఉంది.

ఆరోజు ఉదయం షాపుకు వచ్చిన వృద్ధుడు ఆమె కళ్లముందు మెదిలాడు. అతని కళ్లల్లో మెదలాడిన జ్ఞాపకాల నీలినీడలు గుర్తుకువచ్చాయి. ఎప్పుడో యాభై ఏళ్ల క్రితం కొన్న వాచీని తీసుకువచ్చి దానిని ఎలాగైనా బాగు చేయాలని అన్నాడు. మకిలపట్టిన, నల్లని బెల్టుని విప్పి తన చేతిలో పెట్టాడు. అటువంటి వాచీని కూడా ప్రస్తుతం ఎవరూ వాడటం లేదు.

"సార్ ఏమి కావాలి?" అడిగింది.

"అమ్మా! ఈ వాచీ సరిగా తిరగడం లేదు. తరచూ ఆగిపోతోంది. ఒకోసారి స్పీడుగా తిరిగేస్తోంది. మరోసారి గంట రెండుగంటలు వెనుకడుగు వేస్తోంది..." అతని మాటలు శివకుమారికి నవ్వు తెప్పించినప్పటికీ పెదవులపై అదిమి పట్టింది. వాచీని అందుకుని అటు ఇటు తిప్పి చూసింది.

తర్వాత నెమ్మదిగా అంది – "సార్! దీనిని మరమ్మతులు చేసి వాడే కన్నా కొత్తది కొనుక్కోవడం మేలు!"

"అంటే?"

"బాగా పాతపడిపోయింది. విప్పితేకాని తెలియదు. ఒకవేళ విప్పితే అందులో పార్టులు మార్చవలసి ఉండొచ్చు. అలా అయితే ఈ వాచీకన్నా వాటి ఖరీదు ఎక్కువ అవుతుంది!" అంది.

"పర్వాలేదు చూడమ్మా!"

అప్పుడు శివకుమారి వాచీవైపు చూసింది. తర్వాత ఆ వృద్ధుడి వైపు పరీక్షగా చూసింది. అరవై, డెబ్బయి సంవత్సరాల వయసు ఉంటుంది. మొహంలో ముడతలు కన్పిస్తున్నాయి. తల పండిపోయి ఉంది. వేసుకున్న చొక్కాకు ఉన్న చిరుగు కుట్టినట్లుగా కనిపించింది. శివకుమారికి అతడ్ని చూసిన తర్వాత తన తండ్రి గుర్తుకువచ్చాడు. పిల్లలందరినీ రెక్కలు ముక్కలు చేసుకుని పెంచిన అతని కష్టం గుర్తుకు వచ్చింది. మనసు నిండా ఏదో జాలి మంచుతెరలా ఆవరించింది.

"సార్! మీ పేరు?" కష్టమర్ల పేర్లు తెలుసుకోవలసిన అవసరం ఉండదు. కానీ... ఎందుకో ఆమె నోటి నుంచి అప్రయత్నంగా ఆ మాటలు వచ్చాయి.

"నాగేశ్వరరావమ్మా! జిల్లా పరిషత్‌లో గుమాస్తాగా పనిచేసేవాడిని. రిటైర్ అయ్యాను..." అతను చెప్పుకు వచ్చాడు.

"సార్ నాగేశ్వరరావు గారూ...? మీరు ఏమీ అనుకోనంటే ఓ విషయం చెబుతాను... ఈ వాచీ రిపేర్ చేసి కొత్త డయలు, కొత్త కంపెనీ ఫ్రేము తగిలిస్తాను... అప్పుడు సరికొత్తగా ఉంటుంది!" సూచించింది.

ఆమె మాటలకు నాగేశ్వరరావు తడబడిపోయాడు.

"అబ్బే వద్దమ్మా! ఎలా ఉన్నది అలా రిపేర్ చేసేయ్ పర్వాలేదు..." అన్నాడు.

పాపం ఈ వృద్ధుడికి వాచీలో పార్టులు ఫ్రేము మార్చినట్లయితే ఎక్కువ ఖర్చు అవుతుందని భయపడుతున్నట్లున్నాడు. చాలా తక్కువ ధరలో స్పేర్ పార్టులకు మాత్రం చార్జి చేసి సర్వీసు ఉచితం చేయాలని అనుకుని "సార్! డబ్బులకు ఇబ్బంది లేదు. సింపుల్‌గా చేస్తాను!"

నాగేశ్వరరావు కళ్లు చెమర్చాయి.

కళ్లద్దాలను ఒకసారి సర్దుకున్నాడు.

తర్వాత నెమ్మదిగా–" డబ్బుల సమస్య కాదమ్మా! ఆ వాచీ నా ప్రాణం..." అన్నాడు.

''అంటే?'' శివకుమారిలో ఆసక్తి పెరిగింది.

"యాభై ఏళ్లక్రితం ఆ వాచీని నా భార్య ప్రెజెంట్ చేసింది. కొత్త పెళ్లికొడుకుగా నాకూ కట్నాలు కానుకలు ఇచ్చారు. అయితే ఆ డబ్బులతో సంబంధం లేకుండా తాను హుండీలో కూడబెట్టుకున్న డబ్బులన్నీ మూటకట్టి నా కోసం కొంది... అప్పట్లో యాభై రూపాయలు. వాచీ పెట్టుకోవడం ఫేషను... ఏ కొద్దిమందికో ఉండేది. అత్తవారు కొనిచ్చింది కాదు. కట్టుకున్న భార్య ప్రేమతో కొన్నది... అందుకే దానిని వదిలిపెట్టేది లేదు..." అన్నాడు.

శివకుమారికి విషయం అర్థం అయింది.

ఆ పాత వాచీని అంత ప్రేమగా ఎందుకు చూసుకుంటున్నాడో అర్థం అయింది. "సార్! ఏం మార్పు లేకుండా సరిగా తిరిగేలా చేస్తాను సరేనా?" అంది.

ఆ తర్వాత ఆ వృద్ధుడు భారంగా ముందుకు వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోయినా శివకుమారి ఆయన ఆలోచనల నుంచి బైటపడలేకపోయింది. కస్టమర్లు వస్తున్నారు. వెళుతున్నారు. రిపేర్లకు ఇచ్చిన వాచీలు బాగైనవి తీసుకుని వెళుతున్నారు. కొంతమంది వాచీ బెల్టులు వేయించుకుంటున్నారు. మరికొంతమంది ఆటోమేటిక్ వాచీలకు బేటరీలు మార్పించుకుంటున్నారు.

షాపులో పనులన్నీ యాంత్రికంగా జరిగిపోతున్నాయి. శివకుమారిలో ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయి. స్వయం ఉపాధితో ఎదిగిన తన జీవన విధానం కళ్ల ముందు మెదిలింది.

* * *

శ్రీకాకుళం జిల్లా రణస్థలం గ్రామానికి చెందిన మీసాల శివకుమారి మధ్య తరగతి కుటుంబంలో ఇంటికి పెద్ద కుమార్తెగా పుట్టింది. చదివించడానికి కూడా అంతంత మాత్రంగా ఉన్న ఆమె ఇంటి ఆర్థిక పరిస్థితులు ఏదో పని చేయాలని ప్రోత్సహించాయి. చదువు అంతగా లేనందువల్ల చదువుతో ముడిపడ్డ పనులు చేయడానికి ముందంజ వేయలేకపోయింది.

ఆ సమయంలో ఆమె పెదనాన్న అప్పలనాయుడు అందించిన ప్రోత్సాహం ఆమె జీవితంలో కొత్త మలుపును తిప్పింది. ఆయన అంతవరకు వాచీ మెకానిక్ కూడా అవ్వటంతో అతని ద్వారా ఈ రిపేరు నేర్చుకుంది. సాధారణంగా ఈ మరమ్మత్తులు చేసే సామర్థ్యం సంపాదించాలంటే చాలా కష్టం. ఈ విద్యను నేర్పించడానికి ఎవరూ శిక్షణ ఇవ్వరు. కుటుంబంలో ఒకరికి వస్తే వారి ద్వారా ఇతరులకు వస్తుంది. ఆ విధానంలో శివకుమారి ఈ రిపేరు నేర్చుకుంది.

గడియారాలు రిపేరు చేయడం కొంత సులభంగా ఉంటుంది. చిన్నసైజు వాచీలు మరమ్మతులు చేయాలంటే ఆ పరికరాలు కనిపించవు. అందుకే భూతద్దం కన్నుకు తగిలించుకుని దాని ద్వారా చిన్నసైజు స్క్రూ డ్రైవర్ల సహాయంతో వాచీలో పరికరాలను సరిచేయవలసి ఉంటుంది. దాదాపు అన్ని వాచీల పనితీరు ఒకేలా ఉన్నప్పటికీ వాచీలో ఉన్న పళ్ల చక్రాలను సరిచేయడం కష్టం అవుతుంది.

అయినప్పటికీ శివకుమారి పెదనాన్న వద్ద అన్ని విషయాలను నేర్చుకుంది. ఏ వాచీని ఏ విధంగా నడిపించాలో తెలుసుకుంది. చక్రాల స్పీడు పెరగకుండా తగ్గకుండా నియంత్రించే క్వార్ట్జ్ శిలను అమర్చడంలో నైపుణ్యం సంపాదించడం కష్టం. సాధనతో శివకుమారి ఆ సామర్థ్యాన్నీ సాధించింది.

ముందు చుట్టుపక్కల ఇళ్లల్లో వారి వాచీలను మరమ్మతులు చేయడంతో పని ప్రారంభించింది. పని చక్కగా ఉందని ప్రశంసలు రావడంతో ప్రతివారూ "ఏదైనా సెంటర్‌లో షాపును ప్రారంభించవచ్చు కదా?" అని సూచనలు ఇచ్చారు.

కుటుంబానికి ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతుందని అందరూ ప్రోత్సహించారు. ఫలితంగా కేవలం రెండు వేల రూపాయల పెట్టుబడితో శ్రీకాకుళంలో ఓ షాపు పక్క గాజు అద్దాలతో వాచీ రిపేర్ షాపును ప్రారంభించింది.

ఇంతవరకూ ఈ వృత్తి కేవలం పురుషులకే పరిమితం అయిపోయింది. ఇటువంటి పని నేర్చుకోవడానికి కూడా ఎవరూ ముందుకు రాని పరిస్థితిలో ఒక మహిళ నిర్వహించే వాచీ రిపేర్ షాపు అందరి దృష్టినీ ఆకర్షించింది. శివకుమారిలో పనితనం ఎంతో మంది తమ వాచీలతో ఆ షాపుకు రావడానికి ఆసక్తి కలిగించింది.

వివాహం జరిగినా తన కాళ్ళ మీద తాను నిలబడేలా కృషి చేసింది. భర్త బంగారునాయుడు నిరుద్యోగిగా ఉండటంతో శివకుమారి పట్టుపట్టి అతనికి కూడా వాచీల మరమ్మతులను నేర్పించింది. దాంతో భార్యాభర్తలిద్దరూ చేదోడు వాదోడుగా ఈ పని చేయడంతో మరింతగా వ్యాపారాభివృద్ధిని సాధించారు. షాపును మరింతగా విస్తరించారు. శ్రీకాకుళంలో ఈమె షాపుకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కృషి చేశారు.

ఈ వృత్తి ఏ కొద్దిమందికో పరిమితంకావడం వాచీల అవసరం అందరికీ ఉండటంతో లాభదాయకమైన వ్యాపారంగా దీనిని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. తాను నేర్చుకున్న వాచీల రిపేరు విద్యను తన ఇద్దరు తమ్ముళ్లకు నేర్పించింది. వారు కూడా ఈ వృత్తిలోనే ప్రస్తుతం వారు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిలబడేలా కృషి చేసింది.

వివాహం జరిగినా తన కాళ్ళ మీద తాను నిలబడేలా కృషి చేసింది. భర్త బంగారు నాయుడు నిరుద్యోగిగా ఉండటంతో శివకుమారి పట్టుపట్టి అతనికి కూడా వాచీల మరమ్మతులను నేర్పించింది. దాంతో భార్యాభర్తలిద్దరూ చేదోడు వాదోడుగా ఈ పని చేయడంతో మరింతగా వ్యాపారాభివృద్ధిని సాధించారు. షాపును మరింతగా విస్తరించారు. శ్రీకాకుళంలో ఈమె షాపుకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కృషి చేశారు.

ఈ వృత్తి ద్వారా లభించిన ఆదాయంతో శివకుమారి తన ఇద్దరు పిల్లల్ని ఉన్నత చదువులు చదవించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్న ఆలోచన ఉంటే ఏ పని అయినా చేయవచ్చునని శివకుమారి నమ్మింది.

* * *

శివకుమారి నిశ్శబ్దంగా తన పని చేసుకుపోతోంది. అక్కడికి ఒక అమ్మాయి వచ్చింది. ఆమె వయసు పదహారేళ్లుంటాయి. షాపు దగ్గరికి వచ్చి శివకుమారిని చూస్తూ నిల్చుంది.

శివకుమారి కంటికి పెట్టుకున్న భూతద్దం తొలగించి ఆ అమ్మాయిని చూసింది. తర్వాత ఆమె చేతులను చూసింది. ఏ వాచీ కనిపించలేదు... "ఏమి?" అన్నట్లు కళ్లతో ప్రశ్నించింది.

"మా తాతయ్య వాచీ రిపేరుకు మీకేనా ఇచ్చారు?" అంది.

అప్పుడు గుర్తుకు వచ్చింది. రెండు రోజుల క్రితం నాగేశ్వరరావు ఇచ్చిన వాచీ "అవును... ఆయన మీ తాతయ్యా?" ప్రశ్నించింది. సాధారణంగా కస్టమర్ల విషయంలో అంతటి దగ్గరితనం ఉండదు. కానీ శివ కుమారి మదిలో నాగేశ్వరరావు తీవ్రంగా ముద్రపడటంతో అప్రయత్నంగా ఆసక్తి కూడా పెరిగిపోయింది.

"అవును మేడం... వాచీ రిపేరు అయిపోయిందో లేదో కనుక్కో మన్నారు. అయితే సాయంత్రం డబ్బులు పట్టుకుని వస్తామన్నారు!" అంది.

"రిపేరు పూర్తయింది. అబ్జర్వేషన్‌లో ఉంచాను. సాయంత్రం రమ్మను ఇచ్చేస్తాను!" అంది.

ఆ అమ్మాయి వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి వెళ్లిపోయిన తర్వాత నాగేశ్వరరావు ఆలోచనలు శివకుమారిని మరోసారి చుట్టుముట్టాయి. యాభై రూపాయలకు ఎప్పుడో కొన్న ఆ వాచీ రిపేరుకు ప్రస్తుతం అరవై రూపాయలు ఖర్చు అయింది. అయినా అతని వద్ద అంత డబ్బులు పుచ్చుకోకూడదని ఆమె అనుకుంది. ఎందుకో ఒకలాంటి ఆత్మీయతాభావం శివకుమారిలో వ్యాపించింది. స్వంతమనిషి అన్న భావన కలుగుతోంది. పూర్తిగా డబ్బులు మినహాయిస్తే ఆ వృద్ధుడు ఫీల్ కావచ్చు. అందుకే ఎంతో కొంత పుచ్చుకుని ఆయనకు సహాయ పడాలని అనుకుంది.

సాయంత్రం నాగేశ్వరావు వచ్చేంతవరకూ శివకుమారి ఆలోచనలతో ఉంది.

అయిదుగంటలకు నెమ్మదిగా వచ్చి షాపు దగ్గర నిల్చున్నాడు. "రండిసార్!" అంటు షాపులో ఉన్న చిన్న కర్రస్టూలును వేసింది. నాగేశ్వరరావు దానిపైన కూర్చున్నాడు.

"రెండు రోజులుగా చేతికి వాచీ లేకపోవడంతో ఏదో వెలితిగా ఉంది!" అన్నాడు.

"రిపేర్ అయిపోయింది. మీ వాచీ సిద్ధంగా ఉంది! ఇచ్చేస్తాను" అంది. తర్వాత లోపల నుంచి వాచీని బైటికి తీసింది. పాత తరం వాచీ అయినా సక్రమంగా తిరుగుతోంది. నాగేశ్వరరావు మొహంలో కొత్త కాంతి ప్రవేశించింది. వెంటనే అందుకుని చేతికి కట్టుకుని టైము చూసుకున్నాడు. ఎదురుగా ఉన్న వాచీలో టైము చూసి సంతృప్తి చెందాడు.

"ఎంతైందమ్మా?" అడిగాడు.

అతని ప్రశ్నకు సమాధానం చెప్పకుండా –"మీ భార్య ఇచ్చిన బహుమతి అంత ఇష్టమా?" శివకుమారి అడిగింది.

ఆమె మాటలకు నాగేశ్వరరావు మొహంలో రంగులు మారిపోయాయి. " ఆమె దేవత... పైసా పైసా కూడబెట్టిన సొమ్ముతో కొన్న వాచీ ఇది. తర్వాత కూడా ఆమె పొదుపుతో ఎంతో సాధించింది. కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్లింది. వాచీ షాపుతో నువ్వెంత ఉత్సాహంగా ఉపాధి పొందుతున్నావో అంతలా ఆమె కష్టపడేది. పాత పేపర్లు కొని, కవర్లు చేసేది వాటిని షాపులకు అమ్మేది... పచ్చళ్లు, పొడులు తయారు చేసేది. చుట్టుపక్కల వారికి అమ్మేది. ఆ వచ్చిన డబ్బు కూడబెట్టి చేదోడు వాదోడుగా సంసార నావను నడిపించింది. అందుకే ఆమె అన్నా... ఆమె బహుమతి అన్నా నాకు ఇష్టం...అన్నాడు.

తర్వాత జేబులోంచి పాత పర్సును తీసి అందులో నోట్లు బైటికి తీశాడు. "ముప్పయి ఇవ్వండి... సరిపోతుంది.." అంది.

నాగేశ్వరరావు అందించాడు.

"నిజంగా మీభార్య ఎంతో అదృష్ట వంతురాలు. ఆమెను నిరంతరం గుర్తుంచు కుంటున్నారు! " అంది.

నాగేశ్వరరావు కళ్లు చెమర్చాయి.

"రాజేశ్వరి ఇచ్చిన వాచీ నా చేతికి ఉన్నంత వరకూ ఆమె నా వెన్నంటే ఉంటుంది. ఆమె జ్ఞాపకాలు నిరంతరం నాతోనే ఉంటాయి. ఆమె ప్రస్తుతం భౌతికంగా లేకపోవచ్చు.. కానీ ఆమె నాతోనే ఉంది." వాచీని ప్రేమగా చూస్తూ అన్నాడు.

శివకుమారి మనస్సు మౌనమైంది.

అంపశయ్య నవీన్

ప్రేమంటే కామమేనా?!



"ఈ వార్త చూశారా?"

"ఏ వార్త?"

"ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య చేసుకొని చనిపోయారట"

"ఆశ్చర్యపడటానికే ముంది దీనిలో... ఈ రోజుల్లో ప్రేమికులు, విద్యార్థులు, రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం సర్వసాధారణమై పోయింది."

"నిజమే...కాని ఈ వార్తలో ఆశ్చర్యం కల్గించే విషయమేమిటంటే ఆ ప్రేమికులిద్దరూ పెళ్లి చేసుకున్నారు. వాళ్ళది కులాంతర వివాహం. వాళ్ళ తల్లిదండ్రులు వాళ్ళ పెళ్ళికి అంగీకరించకపోవడంతో యాదగిరిగుట్టకు వెళ్ళి పెళ్ళి చేసుకున్నారట- కరీంనగర్‌లో కాపురం పెట్టారట - ఓ నెల రోజులు హాయిగానే ఉన్నార్ట... ఆ తర్వాత వాళ్ళిద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని పురుగుమందు తాగేసి చనిపోయారట..."

"అంత ధైర్యంగా పెళ్ళి చేసుకున్నవాళ్ళు అంతే ధైర్యంగా జీవితాన్ని కొనసాగించవచ్చు కదా! సమాజాన్ని ఎదురించి పెళ్ళి చేసుకున్నవాళ్ళు అలా పిరికిగా చనిపోవడమేమిటి?"

"అదే నాకు అర్థం కావడంలేదు. అట్లా ఎందుకు జరిగిందంటారు?"

"మనమొక నిర్ణయం తీసుకుంటాం. ఆ నిర్ణయాన్ని అమలుపరుస్తాం. ఆ నిర్ణయాన్ని అమలువరచడం వల్ల కొన్ని జటిలమైన సమస్యలేర్పడతాయి. అప్పుడు మనలో ఒక అపరాధభావం ఏర్పడుతుంది. మనమా నిర్ణయం ఎందుకు తీసుకున్నాం... ఎందుకు అమలు పరిచాం... అంటూ ఆలోచించడం మొదలెడ్తాం. ఆ నిర్ణయం కారణంగా మనల్ని అభిమానించే ఎంతో మందికి దూరమైపోయాంగదా అని మనలో మనం బాధ పడటం మొదలెడ్తాం. మనం తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచడం వల్ల ఉత్పన్నమైన సమస్యల్ని ఎదుర్కొనే నైతిక స్థైర్యం మనలో అడుగంటిపోతుంది. దీంతో మనమేదో తప్పుచేశామనే అపరాధ భావన కృంగదీస్తుంది... ఈ అపరాధభావన మరీ ముదిరిపోతే అది ఆత్మహత్యకు దారి తీస్తుంది."

"ఈ ప్రేమికుల విషయంలో ఇదే జరిగిందంటారా?"

నిస్సందేహంగా... వాళ్ళిద్దరిదీ చిన్న వయస్సే... ఇరవై... ఇరవై ఒకటి... ఆ వయస్సులో యువతీ యువకుల మధ్య ఆకర్షణ త్వరగా ఏర్పడుతుంది. ఈ ఆకర్షణనే వాళ్ళు ప్రేమనుకుంటారు... నిజానికది ప్రేమ కాదు"

"ప్రేమ కాకపోతే ఇద్దరి మధ్య అంత బలమైన ఆకర్షణ ఎలా యేర్పడుతుందంటారు? చివరకు ఇద్దరం కలిసి చనిపోదామనుకునేంత బలంగా ఏర్పడిన ఆ అనుబంధాన్ని ప్రేమ అనకుండా ఎలా ఉంటాం?"

"ప్రేమ అనే మాటను మనం ఎన్నో అర్థాల్లో వాడుతుంటాం. తల్లికి తన సంతానం మీద ఉండేది ప్రేమే... అన్న చెల్లెళ్ళ మధ్య ఉండేది ప్రేమే. కానీ ఇద్దరు యువతీయువకుల మధ్య యేర్పడే, లైంగిక అనుబంధాన్నే మనం ప్రేమనుకుంటున్నాం. ఈ రకమైన ప్రేమను మన సినిమాలు అత్యంత ఆకర్షణీయంగా మార్చేశాయి. ముఖ్యంగా టీనేజర్స్ మధ్య. అంటే పదమూడేళ్ళ నుండి పందొమ్మిదేళ్ళ మధ్య ఉన్న యువతీయువకుల మధ్య ఈ రకమైన ప్రేమ ఏర్పడటం..వాళ్ళిద్దరూ చాలా అద్భుతమైన ప్రపంచంలో కెళ్ళిపోయి డ్యూయెట్లు పాడుకోవడం, వాళ్ళ పెళ్ళిని అంగీకరించని తల్లిదండ్రులతో పోట్లాడటం... చివరకు సినిమా సుఖాంతమై పోవడం.. ఇలాంటి సన్నివేశాలతో ఇవ్వాల్టి సినామాల్లో చూపిస్తున్నారు. ఇలాంటి సినిమాలు మన యువతీయువకుల్ని చాలా గాఢంగా ప్రభావితం చేస్తున్నాయి. సినిమాలనేవి ఎండమావులనీ, వాస్తవానికీ సినిమాల్లో చూపించే సంఘటనలకూ ఎలాంటి సంబంధం ఉండదని మన యువతీయువకులు గుర్తించలేకపోతున్నారు. సినిమాలు నిర్మించేవాళ్ళు కలల్ని అమ్ముకొని డబ్బు సంపాదించాలని చూసే "కలల వ్యాపారులు" ఈ కలల్ని నిజం చేసుకోవాలని కొందరు యువతీయువకులు ప్రయత్నిస్తుంటారు. ఆరంభ యౌవనంలో యేర్పడే ఆకర్షణనే ప్రేమనుకుంటారు.

"అసలు ఆ రకమైన ప్రేమే లేదంటారా."

"లేకపోవడమేమిటి. రకమైన ప్రేమ కూడా ఉంటుంది. కానీ ఆ ప్రేమను అందుకునే స్థాయికి మన యువతీయువకులు ఎదగడం లేదు- రకమైన ప్రేమలో అంటే లైంగిక ఆకర్షణ ప్రధానంగా ఉండే ప్రేమలో మూడు దశలుంటాయి. ప్రారంభంలో ఇది కేవలం కామం మాత్రమే - యుక్తవయస్సు రాగానే స్త్రీ పురుషుల మధ్య అత్యంత సహజంగా ఏర్పడే ఆకర్షణకు ఈ కామమే కారణమని కొందరు మనస్తత్వ శాస్త్రవేత్తలంటున్నారు. మనిషికుండే ప్రాథమిక అవసరాల్లో ఈ కామం కూడా ఒకటి - ఆకలి దప్పుల్లాంటిదే ఈ కామం. ఒకసారి స్త్రీ పురుషులిద్దరు లైంగికంగా కలుసుకోగానే వాళ్ళిద్దరి మధ్య ఏర్పడిన ఆకర్షణ తొలగిపోవచ్చు. అంటే అవసరం తీరగానే ఆ ఆకర్షణ అంతమైపోయిందన్న మాట. అయితే కొందరి మధ్య ఈ ఆకర్షణ చాలా కాలం ఉంటుంది. దాన్నే మోహం అంటాం. మోహం కామంకంటే పై దశ-మోహం అనేది యేర్పడినప్పుడు ఆ స్త్రీ పురుషులిద్దరూ ఒకర్ని విడిచి ఒకరు ఉండలేరు. కొంతకాలం తర్వాత ఈ మోహం కూడా అంతరించవచ్చు - అప్పుడా స్త్రీ పురుషులిద్దరూ విడిపోతారు. ఇవ్వాళ్ళ ఎన్నో ప్రేమవివాహాలుగా చెప్పబడ్తున్న వివాహాలు విఫలమైపోవడానికిదే కారణం. మోహాన్నే ప్రేమనుకొని వాళ్ళు పెళ్ళి చేసుకున్నారు. ఈ మోహం అంతరించిపోవడంతో వాళ్ళు యేవేవో కారణాల వల్ల పోట్లాడుకొని విడిపోతారు. ఇట్లా కాకుండా కొందరు స్త్రీ పురుషులు వాళ్ళ మధ్య ఏర్పడిన ఆకర్షణని శాశ్వతం చేసుకుంటారు. అంటే వాళ్ళు కామ, మోహాల దశను దాటి ప్రేమ అనే అత్యున్నత దశను చేరుకున్నారన్న మాట. చెప్పొచ్చేదేమిటంటే ప్రేమ అనేది కామం కంటే మించిన అత్యున్నత దశ. చాలామంది యువతీయువకులు కామాన్నే ప్రేమనుకుంటారు. ఇంకా కొందరు మోహాన్నే ప్రేమనుకుంటారు. ఈ రెండింటిని దాటి ప్రేమ దశను చేరుకునే వాళ్ళు చాలా తక్కువమందే ఉంటారు- నిజమైన ప్రేమంటే ఒకరితో ఒకరు పూర్తిగా ఐక్యమైపోవడం... ఒకరి తప్పుల్ని, బలహీనతల్ని మరొకరు పట్టించుకోకపోవడం.. ఒక వ్యక్తిని ఆ వ్యక్తిగా ప్రేమించడం. ఆ వ్యక్తిలో లేనివి ఊహించుకొని ప్రేమించడం కాదు. ఇలా ఏర్పడే ప్రేమ శాశ్వతంగా ఉంటుంది. నిజమైన ప్రేమికులు ఎప్పుడూ విడిపోరు - ఆత్మహత్యలు చేసుకోరు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారు. ఈ స్థాయికి చేరుకునే వాళ్ళెంత మందుంటారు? చాలా మంది కామం దగ్గరో, మోహం దగ్గరో ఆగిపోతుంటారు"

చర్చలైతేనే మంచిది

కాలువ మల్లయ్య

“ఏమన్నంటె బాంబు పేలుల్లాయె... మాటమాడ్లాడితె నక్సలైటని లోపలేసి ఉతుకుడాయె... ఎన్‌కౌంటర్లయె... మాటిమాటికి అరెస్టులాయె... మూతి మీద మీసమున్న పోరగాండ్లందరు పోలీసు స్టేషన్ల చుట్టు తిరుగుడేనాయె. అటు పోలీసులకు, నాయకులకు, అన్నలకు, ప్రజలకు దినదిన గండమన్నట్టేనాయె... ముప్పయేండ్ల నుంచి తెలంగాణ అగ్ని గుండమోలెనే ఉండె. గీ ఆర్నెల్ల నుంచే ఒక్క బాంబు పేలుడు లేదు... ఒక్క ఎన్‌కౌంటర్ లేదు. జనాలు మంచిగ ఊపిరి పీల్చుకుంటున్నరు... పోలీసోల్లు గూడ ప్రశాంతంగ నిద్రపోతున్నరు... తెలంగాణాల ప్రశాంతంగుంది... వానెలిసినట్టుంది... గిట్లనే ఎప్పటికుంటె మంచిగుండు... ప్రజలో గిట్లుండన్ననే కోరుకుంటున్నరు... గిదయితె అందరికి మంచిదే...” అన్నడు వెంకట్నర్సయా...

“అవు... అవు... నిజమే... ఎంత గందరగోళంగుండె ఊళ్ళళ్ళ... గీ చర్చల పుణ్యమా అని ప్రశాంతంగ కనవడ్తంది...” అన్నరు సానమందే.

గా మాటలకు కయిక్కున లేసిండు శ్యాంరావ్..

“గిప్పుడు గట్లనే అనిపిత్తది...గిది తుఫాను ముందటి ప్రశాంతత... గీ చర్చలు విఫలం గావాలె. గప్పుడు తెలుస్తదసలు సంగతి... ముందు ముందున్నది ముసుర్ల పండుగ...” అన్నడు.

“అన్ని అపశకునాలే ఎందుకు మాట్లాడ్తవ్ దొరా..! నువ్వు మాజీదొరవు గద...! ఊరందరిది ఒక దారయితే ఉలిపికట్టెది ఒక దారన్నట్టు మాట్లాడ్తవు నువ్వు.. నీకు గీ చర్చలు విఫలం కావన్న నుంది కదా...! ఎంతయినా సానేండ్లు పట్నంల తలదాచుకోని వచ్చిన దొరవు గదా...!” అన్నడు కనుకయ్య...

పాతయన్ని యాదికచ్చి గజ్జుమన్నది శ్యాంరావుకు... “నా కెందుకుంటది ఫెయిల్ గావన్నని... అయినా గిక్కడ కూసోని మనం కావన్నంటె ఐతయి, వద్దంటె ఆగుతయా ఏంది? ఉనుక ఊడ్సినా పాయె తవుడు దాల్చినా పాయె. గిట్ల ప్రశాంతంగుంటె నాకు మాత్తురం సంతోషం గాదా...! ఊరిడిసి పోవుడు నాకు సంబురమా...” అన్నడు.

“గా మాటా నిజమే అనుకో...”

మరి గా అన్నలు తుపాకులు పట్టుకొని ఇష్టమున్నట్టు తిరుగుడేంది...”

“ఆత్మరక్షణ కోసమనంటంద్రు గదాల్లు... కత్తులు, జంబియాలు, శులాలు, పిస్తోల్లు పట్టుకొని తిరుగుతేం లేదు కని మా ఆత్మరక్షణ కోసం అని పట్టుకుంటె తప్పేందని వాళ్ళంటున్నరు...”

ఏపో... గిదంత గాదు.. తుపాకులు తుపాకులని ఊకె మొత్తుకును డెందుకు...? ఎవ్వలు గూడ తుపాకులు పయోగించే పరిస్థితులుండద్దు. సమాజంల గప్పుడు ఎవ్వలకాల్లే తుపాకులిడ్సపెడ్తరు...”

“అబ్బో.. గంత దెశా...! తుపాకులుండన్ననో, వద్దనో పట్టుబట్టకుండ మొదటి చర్చలయితె ఐనయి.. ఎంతో మంది చర్చలు గాకుంట కోశిశ్ చేసినా ప్రభుత్వం, అన్నలు సంయమనం పాటించెపట్కె మంచిగనే ఐనయి.. చిత్తశుద్ధితో పంజేత్తె కాకుంటేంజేత్తయి..? గీ చర్చలతోని గీ సమస్య తీవ్రత అందరికి తెలిసింది గద.. మల్లమల్ల చర్చలు జరుపుతె సమస్య ఓ కొలిక్కి వత్తది...”

“ఇది గంత సులభంగ అయ్యేదిగాదు... వీళ్ళు తుపాకులడ్సి పెట్టి ప్రజల్ల కత్తరా..గవర్నమెంటోల్లు వాళ్ళన్నట్టు ఆస్తులన్ని పంపుకం జేత్తరా. అయినా గా భూములు పంచుతె వచ్చేదేంది..?”

“ఏమస్తదని కాదు రోగాన్ని బట్టి మందియ్యాలె... భూమితో లాభాలు నష్టాల సంగతి వేరు...అప్పుడెప్పుడో ఉన్నటువంటి భూమి సమస్య గిప్పుడు లేకపోవచ్చు. కాని మిగులు భూములను పంచుతె ప్రజలల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతది. భూములన్ని ఒక్క దగ్గర ఉండటానికంటె లేనోల్లకు పంచుతె మంచిది గదా..! నూర్ల కొద్దెకురాల భూములు, వందల కోట్ల ఆస్తులు ఒక్క కాడుంటె అవన్నీ వట్టిగ పడున్నట్టే కదా...! గీ చర్చలతో గీ సమస్య తీసి అవుతల పారేసినట్టు పరిష్కారం కాకపోవచ్చు... కని ఏ మేరకు అయినా అది నయమే కదా..! మునుపేం జేసింద్రు...? చర్చలు చర్చలని మీరంటె మీరు రెచ్చగొడుతున్నరని కాకుంట జేసింద్రు... ఇప్పుడు జూడు రొండు దిక్కుల్నుంచి ఓపిక వట్టి చర్చలు కావాలంటున్నరు... గిది నయమే కదా...”

“గిసోంటి ఉద్యమాలు ఎందుకు వస్తున్నయి..? ఏ కారణాలు యువకుల్ని అటు పోయేటట్టు చేస్తున్నయి... గివ్వన్నీట్ని దృష్టిల పెట్టుకొని చర్చలు జరుపుతె మంచిది. మొన్న అన్నలు కొన్ని డిమాండ్లు ముందుకు తెచ్చింద్రు... అండ్ల తీర్చలేని యేమున్నయో చెప్పంద్రి..”

“పెద్ద పెద్దాల్ల భూములు పంచుమంటె అది సాధ్యమయితదా?”

“కష్టపడి సంపాయించిన వయితె పంచద్దు... కాని వందలు, వేల కోట్ల ఆస్తులు, నూర్లు, వేల ఎకరా భూములు కష్టపడి సంపాయించినయా? కష్టపడితె ఎవ్వలన్న కోట్లు సంపాయించుతరా...? ముప్పయేండ్ల నౌకరి జేసినా ఓ ఇల్లు కట్టుకునుడు కష్టమైతంది... యాభ యేండ్లెమసం జేసినా చేతికి మూతికన్నట్టే ఉంటంది. రోజంత చెమటోడ్చినా వంద రూపాయలస్తలెవ్వ... నిజానికి కష్టపడి సంపాయిత్తె కోట్లల్ల ఆస్తులుంటయా? మరి గసోంటి ఆస్తులను, భూములను పంపుకం జేత్తె ఏమైతదట...”

“బాగ జెప్పినవు నర్సిరెడ్డీ...! జోరుదారుగ జెప్పినవు.. అవు... కొంత ఆస్తి సంపాయించుకున్నంక అటెనుక సంపాయించిందేం జేసుకోను. అంటె అది బ్లాక్‌యి పోయినట్టే...! అందరు మధ్యతరగతి కెదుగుతె గా సమాజం సుఖముంటది. విలువలుంటయి.. అంతరాలు తక్కువుంటయి.. కొందరికేమొ కోట్లల్ల ఆస్తులు... కోట్లమందికేమొ తిండికే లేకుంటె గా సమాజంల శాంతుంటదా...? సుఖముంటదా.. లొల్లులుగాకుంటే మయితయి... వేల లక్షల టన్నుల ధాన్యముండగ జనం ఆకలితో అలమటిస్తున్నరంటె వాళ్ళు చూసుకుంటూంటరా...? గా ఆస్తులు పంచలెనన్నమోలో పెద్దోల్లందరు లొల్లి లొల్లి జేసిరి... మీదికి జూత్తె గా పని సాధ్యమేనా, గిట్ల జేసుదేందనిపిస్తది కని అండ్ల తప్పేముంది.. ఒక్క వాళ్ళదే కాదు. ఇంకా చానమంది ఆస్తులు న్యాయబద్ధంగా సంపాయించిన కాడికి ఉంచి మిగతాది పంచుతె ఐపోతది గద...! ఏ లొల్లి లుండవు గద... ఇగో.. గిసోంటాటికి పరిష్కార మొక్కటే...” అని ఆగిండు రాజమల్లు...

“గదేందో చెప్పలేవు...”

“గ్రామీణ ఆస్తులకు గాని, పట్టణ ఆస్తులకుగాని, సంపాదించే పైనకు గాని పరిమితులుంచాలె. అవినీతి నిర్మూలనేం జేసుడో గిదీనికి గూడ గట్లనే సెయ్యాలె..వీరికి జూత్తె గిదో కథో, ఆదర్శమో అనిపిత్తదిగాని గిట్ల జేత్తెనే సాన సమస్యలకు పరిష్కారం దొరుకుతది... ససంత్ర మచ్చిన కాన్నుంచి లెక్క గప్పట్నుంచి ఎవ్వలేం పనిజేసింద్రు...? న్యాయంగ సంపాయించతె ఖర్సులు పోంగ ఎంత మిగుల్తది...? గివ్వన్ని లెక్కలు గట్టి మిగిలిందంత ప్రభుత్వం తీసుకోవాలె... గట్లయితె ప్రాజెక్టుల కోసం ప్రపంచబ్యాంకు దగ్గరికి పోవల్సిన పని లేదు. గట్లనే హైదరాబాద్‌ల, ఇతర పట్నాల్ల పెద్దపెద్దోల్లు ఆక్రమించుకున్న భూములు, లేకుంటె వాళ్ళకు నామమాత్రపు ధరల కిచ్చిన భూములకు ఇప్పటి ధరలు గట్టి వసూలుజేత్తె మన ప్రాజెక్టుల్ని అప్పులు లేకుంటనే పూర్తయితయి.. గందుకే సంపాదనల కూడ మనవత్వముండాలన్నడు అమర్త్యసేన్...” అన్నడు రాజమల్లు...



“చర్చల గురించి మాట్లాడుడేమొ కని ఎన్ని సంగతులు బైటికచ్చినయి... నీలాంటోన్ని చర్చలకు తోలిత్తె మంచి గుండు...”

“నిజాలు నిష్ఠూరంగుంటయి.. నాకు నిజాలు చెప్పుడే అలవాటుగద...” అనుకుంటెళ్ళి పెయిందు నువ్వద్ది రాజమల్లు.

డయాబెటిక్ రెటీనోపతి

డాక్టర్ కె.కె.ఎస్. చక్రవర్తి

శరీరంలో పాంక్రియాస్ అనే గ్రంధి ద్వారా ఇన్సులిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. ఇన్సులిన్ వల్ల శరీరంలోని, రక్తంలోని గ్లూకోజ్ నియంత్రించబడుతుంది. ఇన్సులిన్ హార్మోన్ తగ్గటం వల్ల డయాబెటిస్ (మధుమేహం) కలుగుతుంది. డయాబెటిస్ పిల్లల్లోను, పెద్దవాళ్లలోను కలగవచ్చు. పెద్దవారిలో కలిగే డయాబెటిస్ చాలా ఎక్కువ. డయాబెటిస్ వల్ల శరీరంలో అన్ని అవయవాలు చెడిపోవడమే కాకుండా కన్ను కూడా చెడిపోతుంది.

1. డయాబెటిస్ రోగులలో కంటి రోగ లక్షణాలు

- చూపులో మార్పులు - చూపు అప్పు డప్పుడు తగ్గుట - అప్పుడప్పుడు రెండు రెండుగా కనబడుట - చూపు విస్తీర్ణం పడిపోవుట.
- కంటిలో ఫ్లాష్ కనబడుట - ఫ్లోటర్స్ కనబడుట.
- చత్వారము 40 సంవత్సరాలకు ముందే మొదలగుట.
- కంటి చూపు అకస్మాత్తుగా తగ్గుట.
- కంటిలో అంధత్వం కలుగుట.

డయాబెటిస్‌లో కంటి జబ్బులు

శుక్లాలు, మెల్లకన్ను, డయాబెటిక్ రెటీనోపతి, రికరెంట్ కార్నియల్ ఇరోజన్, ఇన్‌ఫెక్షన్స్, నీటి కాసులు, నల్లగ్రుడ్డు స్పర్శ కోల్పోవుట, ఇస్‌చెమిక్ ఆప్టిక్ న్యూరోపతి, డ్రై ఐ, కలర్ విజన్‌లో మార్పులు

డయాబెటిక్ రెటీనోపతి

రెటీనా అనేపొర కంటివెనుక భాగంలో ఉంటుంది. డయాబెటిస్‌లో రెటీనాలో చిన్న చిన్న రక్తనాళంలో డామేజ్ జరుగుతుంది. రక్తనాళాల గోడ పలుచబడి రక్తము, సీరము రక్తనాళాల నుంచి బయటకు వచ్చి రెటీనాలో రక్తస్రావం కలుగుట, ఎక్స్‌డేట్స్ కలుగుట, ఓడెమా కలుగుట వలన డయాబెటిక్ రెటీనోపతి కలుగును. గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్‌ను ముందస్తుగా ఇవ్వడం మూలాన రెటీనోపతిలో చూపును రక్షించు కోవచ్చు. అందుచేత డయాబెటిక్ రెటీనోపతిని ముందుగా గ్రహించి వైద్యం చేయించుట చాలా అవసరం.

డయాబెటిక్ రెటీనోపతి ఎవరిలో వస్తుంది?

- షుగర్ వ్యాధి 5 సంవత్సరాలకు తక్కువ ఉన్న రోగులలో రెటీనోపతి అరుదు.
- షుగర్ వ్యాధి 5-10 సంవత్సరాలు ఉన్న వారిలో 25 శాతం వరకు రావచ్చు.
- షుగర్ వ్యాధి 10 సంవత్సరాలు పైబడిన వారిలో 70-90 శాతం ఉండవచ్చు.
- షుగర్ వ్యాధి 20-30 సంవత్సరాలు ఉన్న వారిలో 90 శాతం పైబడి ఉండవచ్చు.
- షుగర్ వ్యాధి 30-50 సంవత్సరాలు ఉన్న వారిలో ప్రొలిఫరేటివ్ డయాబెటిక్ రెటీనోపతి రావచ్చు.

డయాబెటిస్‌ను నియంత్రించడం వల్ల రెటీనోపతిని త్వరగా ముందుకు పోకుండా కొంతవరకు కంట్రోల్ చేయవచ్చు. కాని డయాబెటిస్‌ను కంట్రోల్ చేసినా, చేయకపోయినా రెటీనోపతి అంధత్వం కలిగే వరకు ముందుకు వెళుతుంది. గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్ వల్ల డయాబెటిక్ రెటీనోపతిలోని ఉన్న చూపును రక్షించవచ్చు. అందువలన రెటీనోపతి ముందుగా గ్రహించి వైద్యం చేయడం చాలా అవసరం.

డయాబెటిక్ రెటీనోపతి రిస్క్ ఫ్యాక్టర్స్

- డయాబెటిక్‌లో మూత్రపిండాలు కూడా డామేజ్ అవ్వచ్చు. నెఫ్రోపతి ఉన్న రోగికి డయాబెటిక్ రెటీనోపతి తప్పకుండా వస్తుంది.
- స్త్రీలు గర్భం ధరించినపుడు డయాబెటిక్ రెటీనోపతి వచ్చే అవకాశం ఉంది.
- గర్భిణీ స్త్రీలకు బి.పి. వస్తే రెటీనోపతి ఎక్కువగా వస్తుంది.
- కంటి ఆపరేషన్ జరిగిన తర్వాత ఇదివరకే ఉన్నటువంటి డయాబెటిక్ రెటీనోపతి ఎక్కువగా విజృంభించే అవకాశం ఉంది.



- బి.పి. ఉన్న రోగులలో ఎక్కువగా డయాబెటిక్ రెటీనోపతి వచ్చే అవకాశం ఉంటుంది.
- ఎనీమియాలో (రక హీనత) డయాబెటిక్ రెటీనోపతి తొందరగా వస్తుంది.
- పొగత్రాగేవారిలో రెటీనోపతి ఎక్కువ.
- లావుగా ఉండటం వల్ల రెటీనోపతి వచ్చే అవకాశం ఎక్కువ.
- ఎక్సర్‌సైజ్ వల్ల డయాబెటిక్ రెటీనోపతిని నివారించవచ్చు.

డయాబెటిక్ రెటీనోపతి రకాలు

డయాబెటిక్ రెటీనోపతి రెండు రకాలు.

బ్యాక్ గ్రౌండ్ డయాబెటిక్ రెటీనోపతి : దీనిలో రెటీనా డామేజ్ చాలా తక్కువ. దీనిలో రెటీనాలో మైక్రో ఎన్యూరిసమ్స్, హార్డ్ ఎక్సొడేట్, హెమరేజ్ ఉండవచ్చు. ఇది చూపుకి అంత ప్రమాదకరమైనది కాదు.

ప్రొలిఫరేటివ్ డయాబెటిక్ రెటీనోపతి : ఇది ప్రమాదకరమైన స్టేజి. దీనిలో రెటీనాలోని రక్తనాళంలో బ్లాక్ అగుట మూలాన కొత్త రక్తనాళాలు రెటీనాలో తయారగును. ఇది రెటీనా మీదకు గాని విట్రియస్ జనలోకిగాని పెరగవచ్చు. ఈ కొత్త రక్తనాళాలు సున్నితంగాను, బలహీనంగాను ఉండుటచే అవి పగిలి కంటిలో రక్తం చిమ్మించవచ్చు. దీనివలన స్కారింగ్ జరగవచ్చు. ఈ స్కారింగ్ కుదించుకుపోవుట వలన రెటినల్ డిటాచ్‌మెంట్ వచ్చును. రెటినల్ డిటాచ్‌మెంట్ వలన, నెత్తురు గొట్టం పగిలి కంటిలోనికి నెత్తురు చిమ్మించుట వలన కంటిలో చూపు అకస్మాత్తుగా పోయే ప్రమాదం ఉంది.

డయాబెటిక్ రెటీనోపతిలో ముందస్తు వైద్యం - ఆవశ్యకత

- ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు ముఖ్యం. రెటీనోపతి అతి స్వల్పంగా ఉన్నప్పుడే కనుగొనడం అవసరం.
- కంటిలో చూపు మొత్తం పోయే వరకు ఆగరాదు.
- లేజర్ చికిత్స రెటీనోపతి ముదరక మునుపే ఇవ్వాలి. ముదిరిన తర్వాత లేజర్ చికిత్స ఇచ్చినా పోయిన చూపు రాదు.

- కంటిలో చూపు బాగా ఉన్నప్పటికీ కంటిలో డయాబెటిక్ రెటీనోపతి ఉండవచ్చు. అందుచేత డయాబెటిక్ రోగులు తరచు కంటి పరీక్షలు చేయించుకోవాలి.

డయాబెటిక్ రోగులలో ఏ మాత్రం దృష్టిలోపం కలిగినా వెంటనే కంటిపరీక్షలు చేయించాలి. డయాబెటిక్ రెటీనోపతిలో పోయిన చూపు మళ్ళీ వచ్చే అవకాశం లేదు. చూపు మొత్తం పోయిన తర్వాత కంటి పరీక్షలు చేసి డయాబెటిక్ రెటీనోపతికి ట్రీట్‌మెంట్ ఇచ్చినప్పటికీ చూపు రాదు. డయాబెటిస్ వ్యాధి నిర్ధారణ గురించి మీ ఫ్యామిలీ డాక్టరునుగాని, డయాబెటాలజిస్టును గాని సంప్రదించి వైద్యం చేయించాలి. రెటీనా గురించి కంటి డాక్టరును సంప్రదించాలి.

డయాబెటిక్ రెటీనోపతికి పరీక్షలు

- చూపు పరీక్ష చాలా ముఖ్యమైనది. దీనిని చార్ట్‌ల ద్వారా పరీక్షించవచ్చు.
- ఇన్‌డైరెక్ట్ ఆఫ్తాల్‌మోస్కోప్ ద్వారా ఫండస్ ఎక్సామినేషన్ డయాబెటిక్ రోగులకు చాలా ముఖ్యమైన పరీక్ష.
- ఫండస్ ఫ్లూరోసిస్ ఏంజియోగ్రఫీ ప్రత్యేకమైన పరీక్ష. కంటి వైద్య నిపుణుల సలహాతో చేయబడుతుంది.

లేజర్ ట్రీట్‌మెంట్

చూపును హరించే డయాబెటిక్ రెటీనోపతిని గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్ ద్వారా నివారించవచ్చు. గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్‌ను చాలా ముందుగా ఇవ్వాలి. ఎందుకనగా లేజర్ ట్రీట్‌మెంట్ రెటీనోపతి ముదిరిన తర్వాత ఇచ్చిన యెడల పోయిన చూపురాదు. అందువలన లేజర్ చికిత్స ముందుగా చేయించవలసిన అవసరం ఉంది. గ్రీన్ లేజర్ చికిత్స వలన కంటిలో ఉన్నటువంటి చూపును ఎంత వరకు ఉన్నదో అంతవరకు ఆపవచ్చును. కాని పోయిన చూపును తిరిగి రప్పింపజాలం. గ్రీన్ లేజర్ చికిత్సలో రెటీనాలో కారుతున్న రక్తనాళాలు కారకుండా లేజర్ కిరణాల ద్వారా గ్రీన్ లేజర్ సీల్ చేయబడును. ఈ లేజర్ కిరణాల వలన కొత్తగా తయారైన రక్తనాళాలు కూడా నాశనం అగును.



గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్ అవుట్ పేషెంట్ క్లినిక్‌లో జరుగుతుంది. హాస్పిటల్‌లో అడ్మిట్ చేయవలసిన పని లేదు. డైలెటింగ్ డ్రాప్స్ వేసి కంటిపాపను పెద్దదిగా చేసి చిన్న కాంటాక్ట్ లెన్స్‌ను నల్లగుడ్డు మీద పెడతారు. గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్‌లో బాధగాని, నొప్పిగాని, ఎరుపుగాని ఉండదు. లేజర్ ట్రీట్‌మెంట్‌లో కొద్దిపాటి అసౌకర్యం కలుగవచ్చును. లేజర్ బర్న్స్ వలన చూపులో మచ్చలు రావచ్చు. సైడు విజన్ తగ్గవచ్చు. ఇది ముందు ముందు కారు డ్రైవింగ్‌కి అడ్డు రావచ్చు. కలర్ విజన్‌లో మార్పులు కూడా రావచ్చును. సెంట్రల్ విజన్ కొద్దిగా తగ్గటం మూలాన ఇదివరకు చదివే వార్తాపత్రికలు ఇప్పుడు కొద్దిగా కష్టంగా ఉండవచ్చును. ఇది తాత్కాలికం మాత్రమే. గ్రీన్ లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకొనిన యెడల కంటిలో అపారమైన నష్టం కలగవచ్చు. అందుచేత గ్రీన్‌లేజర్ ట్రీట్‌మెంట్ వల్ల తాత్కాలికంగా జరిగే కొద్దిపాటి అసౌకర్యం భరించదగినది.

రెటీనాలో ముందస్తు లేజర్ వైద్యం చేయనిచో పలు రకాలైన ఇబ్బందులు కంటిలో రావచ్చును. రెటీనల్ డిటాచ్‌మెంట్, విట్రియల్ హెమరేజ్, ఫైబ్రోవాస్కులర్ షీట్స్ వారికి రెటీనల్ సర్జరీ చేయాలి.

జాగ్రత్తలు

- ముందుగా డయాబెటిక్ రెటీనోపతి ఉన్నదా లేదా నిర్ధారించాలి.
- ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు ముఖ్యం.
- చూపు మొత్తం పోయేంత వరకు కంటి పరీక్షలు నిమిత్తం ఆగరాదు.
- అంధత్వం కలిగే వరకు ఆగకుండా ముందుగానే డయాబెటిక్ రెటీనోపతిని గ్రహించి గ్రీన్‌లేజర్ ట్రీట్‌మెంట్ ఇస్తే చూపు మొత్తం రక్షించుకోవచ్చు.
- డయాబెటిక్ రెటీనోపతి గురించి, లేజర్ ట్రీట్ మెంట్ గురించి కలుగు అనుమానాలకు, భయాలకు డాక్టర్‌ను అడిగి నివృత్తి చేసుకోవచ్చు.

డయాబెటిక్ పేషెంట్స్‌కు కంటి సూచనలు

- డయాబెటిక్ రెటీనోపతిలో కంటిలో నొప్పిగాని, ఎరుపుగాని లేకపోవుట చేత కంటిలో రెటీనోపతి మార్పులు రోగికి తెలియక అశ్రద్ధ జరిగే అవకాశం ఉంది. అందుచేత డయాబెటిక్ పేషెంటులో రెటీనోపతి ఉన్నదా లేదా పరీక్ష చేయించటం ముఖ్యం.
- డయాబెటిక్ రోగికి వైద్యం చేసి డయాబెటిస్‌ను కంట్రోల్ చేసుకొనుట చాలా ముఖ్యం.
- డయాబెటిక్ రోగి ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు చేయించాలి.
- డయాబెటిక్ రెటీనోపతి ఉన్నచో దానికి ముందస్తు వైద్యం చేయుట తెలివైన పని.
- డయాబెటిక్ రెటీనోపతికి సరియైన వైద్యం గ్రీన్‌లేజర్ ట్రీట్‌మెంట్ మాత్రమే.
- డయాబెటిక్ రెటీనోపతి ముదిరి కంటిలో చూపుపోయిన తర్వాత గ్రీన్‌లేజర్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా ప్రయోజనం లేదు. పోయిన చూపు లేజర్‌తో రాదు. అందుచేత కంటిలో డామేజ్ జరగక ముందే గ్రీన్‌లేజర్ ట్రీట్‌మెంట్ ఇచ్చిన ఎడల కంటిచూపును రక్షించుకోవచ్చు.
- గ్రీన్ లేజర్ చికిత్స సమయంలో పేషెంట్‌కు నొప్పిగాని, బాధగాని ఉండదు.
- డయాబెటిస్‌ను మందులు, ఆహారం, ఎక్సర్‌సైజ్‌తో కంట్రోల్ అవుతున్నదా లేదా చూసుకోవాలి.
- మీ చూపులో వచ్చే మార్పులను కంటి డాక్టరు దగ్గర పరీక్ష చేయించి రెటీనోపతి ఉన్నదా లేదా తెలుసుకోవాలి.
- గ్రీన్ లేజర్ చికిత్స పూర్తి అయిన తరువాత పేషెంట్ 365 రోజులు కూడా షుగర్‌ను నార్మల్‌లో ఉంచుకోవాలి. లేనిచో కంటికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది.
- కంటి ఆపరేషన్ జరిగిన తరువాత ఇదివరకే ఉన్న డయాబెటిక్ రెటీనోపతి ఎక్కువగా విజృంభించే అవకాశం ఉంది.

పుస్తక పరిచయం

"అక్షరం మర్మచిత్రం వచనం"

మనసుకు హాయిగా హత్తుకుపోతూ ఆలోచింపచేసేది కవిత్వమైతే... సుగమ్‌బాబు "రెక్కలు" వచనాలు అందుకు చక్కటి ఉదాహరణ. ఈ సంపుటిలో మినీ కవితల్లా సాగే "వచనాలు" చమత్కారంతో పాటూ లోతైన అర్థంతో ఇమిడి ఉన్నాయి.

ఒక వచనంతో మరోటి దేనికదే సొంతంగా బుడిబుడి పదాలతో బుర్రకు పదును పెడతాయి. కవిత్వంలో భావనాబలం ఎంత ప్రధానమైందో రూపవాదం కూడా అంతే అని నా అభిప్రాయం. కవిత్వంలో లయకు అనుగుణంగానే వాక్యాల పొడిగింపులు, తగ్గింపులుంటాయి. వాటితోనే కవిత కానీ - వచనం కానీ బలంగా రూపొందుతుంది.

చేంతాడంత దీర్ఘకవిత అందించే ప్రయోజనాన్ని ఒక చిన్న "వచనం" ప్రసాదిస్తుందంటే ఆశ్చర్యమే కదా! ఇదిగో చూడండి.

"చిన్న చిన్న
విషయాలు
జీవితానికి
ఆలంబన
పెద్దమర్రి
చిన్న విత్తనం" అంటాడు. ఆరు వాక్యాల్లో సాగే ఈ వచనంలో పై నాలుగు పాదాలు విషయానికి సంబంధించినవి. ఆ విషయాన్ని ఇంకా బలంగా పాఠకుడి మనస్సులోకి ఎక్కించడానికీ, నిజమే సుమా అని ఊహించడానికి క్రింది రెండు లైన్లూ దృష్టాంతంగా నిలుస్తాయి. జీవితం అనే పెద్ద కాన్వాసుకి ప్రతి చిన్న విషయం ఆలంబనే కదా! అదే విషయాన్ని చిన్న విత్తనంలోంచి పుట్టుకొచ్చే పెద్దమర్రిని ఉదహరించి ప్రాణంపోశాడు. ఎంత చమత్కారం.

కవి కలలు కనగలడు. కవిత్వాన్ని కనగలడు. కానీ కవి హృదయాన్ని కనగలమా అనిపిస్తుంది. ఇట్లా ఏ వచనాన్ని ముట్టుకున్నా ఎంతో లోతైన అర్థంతో ఆలోచింపచేస్తుంది. బహుశ గతంలో సుగమ్‌బాబు కవిత్వం చదివిన వాళ్ళకి ఈ కవిత్వం భిన్నంగా కనిపిస్తుంది. ఇది ఆయన మేధోసంపత్తికీ, పరిపక్వతకి నిదర్శనమని ఇట్లే గ్రహించగలం.

మనం మాట్లాడే చిట్టి పొట్టి పదాలతో వాక్యాలు వాక్యాలుగా మార్చి ఓహో అనిపిస్తాడు. కవితనమో, కవిలోని పనితనమో ప్రతి వచనం మధురమైన మల్లెపువ్వులా విచ్చుకుని గుప్పుమంటుంది.

వందవచనాలతో ముగిసిన ఈ రెక్కల సంపుటి అక్షరజ్ఞానం తెలిసిన ప్రతివాడు చదువుకుని ఆలోచనల్లో పడతాడు. వస్తు వైవిధ్యంతో పాటు చక్కటి శిల్ప సౌందర్యం జీవితంలో ఏ సందర్భానికైనా చక్కగా సరిపోయే వచనాలన్నీ కవి అనుభవాలే.

ఎంతో బలమైన, భారమైన విషయాన్ని ఇట్టే చిక్కుదీసి సింగారిస్తాడు చూడండి.

"కోటీశ్వరులది
స్థిరాస్తి
కవులది
చరాస్థి
కొండ
కోయిలవుతుందా" అంటాడు. కోటీశ్వరుల స్థిరాస్తి కరగదు. నడవదు కానీ కవులది చరాస్తి కవిత్వం. అది చరిస్తుంది. కోయిలై నలుగురి హృదయాల్ని చల్లగా హాయిగా మీటుతుంది. ఎంత గొప్పభావన.

మట్టిని గురించే మరో వచనం చూద్దాం.

"మట్టిని ప్రేమించేవాడు
మనిషినీ,
మనిషిని ప్రేమించేవాడు
మట్టినీ ప్రేమిస్తాడు.
అమ్మా నాన్న
మట్టి మనుషులు". సొంతరక్తంలోనే పరాయితనం కనిపించే ఈ రోజుల్లో మానవ సంబంధాల్ని గురించి మట్టిని ప్రేమించాలంటాడు. ఆ మట్టే కదా అమ్మా నాన్నలు... ఎంత గొప్ప ఊహ స్వభావోక్తికిది దృష్టాంతం.

"పుట్టిల్లనీ
మెట్టిల్లనీ
స్త్రీకి
తేడా ఉండదు
ఆమె
వసుధ"
నిజమే పురుషాధిక్య సమాజపు భావాజాలాన్ని ఎంత సున్నితంగా తృంచేశాడో ఈ వచనమే ఆనవాలు సుమా!

కవిత్వంలో హ్యూమానిటిజాన్ని మించిన "ఇజం" మరోటి లేదనుకుంటా. అన్ని ఇజాలూ ఇక్కణ్ణుంచే మొదలవుతాయంటే అతిశయోక్తి కాదు. ఈ వచనాలు ఏ ఇజానికి కట్టుబడకుండా సాఫీగా సాగుతాయి. మానవత్వం మంచి గంధమైతే అది అందర్నీ అలరిస్తుంది. ఈ వచనాల్లోని ప్రతివాక్యమూ అమ్మ చనుబాల ధారంత బలంగా మనస్సులో నాటుకుంటుంది.

"నీ శరీరంలో
దుర్గంధంరాని చోటు
ఎక్కడో
కాస్త చెప్పు
మనసు
పరిమళించనీ" ఇదే మనిషికి కావలసింది. అమానుషమనే దుర్గంధంతో నిండిన మనిషికి మనసు పరిమళిస్తేనే మనసున్న మనిషవుతాడు ఏ కవియైనా మొదట ఆశించేది ఇదే.

ఇంతమంచి కవిత్వం రావడానికి సుగమ్‌బాబులో ఏదో విశేషం ఉండి ఉండాలి అని పుస్తకం తిరగేస్తే వెనకాల అట్టమీద

"నేను గ్రీష్మాన్ని
వర్షాన్ని
హేమంతాన్ని
శిశిరాన్ని
అవును
నేనే వసంతాన్ని" ఈవచనం చదివాక మన ఊహ నిజమే కదా! కవి స్వయంగా వసంతమై చిగురిస్తున్నప్పుడు పాఠకులు "రెక్కలు" పుచ్చుకుని గానం చేయకుండా ఎలా ఉండగలరు.

కవి తన ఆప్తమిత్రుడు కె. శివారెడ్డి గారికి అంకితమిచ్చిన ఈ "రెక్కలు". పుటం పెట్టిన బంగారంలా ఇలా సాహితీ వనంలోకి అడుగిడినా ఎంత నిజాయితి ఈ కవికి.

"ఒక అసంతృప్తి/ ఎప్పుడూ ఉండాలి/ఒక విమర్శ/నిరంతరం పరామర్శించాలి/నొప్పి తెలియనిది/ బతుకెట్టా"

నిజమే బతుకు మీదా కవిత్వం మీదా బలమైన నమ్మకం వున్న కవి సుగంబాబు విమర్శనీ, పరామర్శనీ ఆస్వాదిస్తాడు. నొప్పినీ భరిస్తాడు. ఇతన్నుంచే మంచి కవిత్వం పుట్టుకొచ్చేది మనల్ని ఈ వచనాల్లా ఆలోచింపచేసేది.

- పరమాత్మ



"రెక్కలు"
రచన : యం.కె. సుగమ్‌బాబు
వెల : 20=00;
ప్రతులకు : 7-2-49/5/109, డి.ఎస్.యం. కాలనీ సనత్‌నగర్, హైద్రాబాదు.



కల్పి భేతాళ కథలు
రచన : డా॥గంగిశెట్టి శివకుమార్; వెల : 20=00;
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; ప్రతిభ పబ్లికేషన్స్, హైదరాబాద్.



జాషువ రచనలు
రచన : గుర్రం జాషువ; వెల : 80=00;
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు;

రాజస్థాన్ ముఖద్వారం ఆల్వార్

సరోజిని

రాజస్థాన్ అనగానే మనకు అనేక మంది రాజులు, వారు నిర్మించిన కోటలు గుర్తుకు వస్తాయి. భారతదేశంలోని అత్యధిక పర్యాటక ప్రాంతాలు రాజస్థాన్‌లో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. జైపూర్, జోథ్‌పూర్, బికనీర్ వంటి కోటలు పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆహ్వానిస్తున్నాయి. వీటి కోవలోనిదే అందరూ మర్చిపోయిన ఆల్వార్ నగరం. ఇక్కడ అనేక చారిత్రక అద్భుతాలు నిక్షిప్తమై ఉన్నాయి. ఢిల్లీ నుంచి వచ్చే వారికి అల్వార్ ముఖద్వారంగా ఉంటుంది.

రాజస్థాన్‌లోని ఈశాన్య ప్రాంతంలో ఆల్వార్ ఉంది. ఈ నగరం ఆరావళీ పర్వత సానువుల్లో ఒదిగి ఉంది. ఇక్కడ అనేక నాగరికతలు విలసిల్లాయి. పురాతన ఆలయాలు, మధ్య యుగాల నాటి కోటలు, రాజ భవనాలు, తోటలు, వన్య ప్రాణులు ఉన్నాయి. ఇది ఢిల్లీ, జైపూర్‌లకు సమాన దూరంలోనే ఉంది. ఢిల్లీ - జైపూర్ రోడ్డులో ఢిల్లీకి దక్షిణాన 170 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆల్వార్‌లో అతి ముఖ్యమైనవి, తప్పక దర్శించవలసినవి నీల్‌కాంత్ ఆలయాలు, కంక్వారీ కోట. ప్రస్తుతం ఆల్వార్ జిల్లాలోని రాజ్‌ఘర్‌లో ఈ కంక్వారీ కోట ఉంది. రాజుల పాలనా కాలంలో రాజ్‌ఘర్ రాజధానిగా ఉండేది. ఈ పట్టణం ఢిల్లీ - జైపూర్ రైలు మార్గం ఆల్వార్‌కు దక్షిణాన 36 కిలోమీటర్ల దూరంలో ఉంది. కంక్వారీ కోటను 1769-70లో రావు రాజా ప్రతాప్‌సింగ్ నిర్మించారు. ఈ కోటలో మొగలాయి చక్రవర్తి షాజహాన్ అనంతరం ఔరంగజేబు తన సోదరుడు దారా షికోను ఖైదు చేసినట్లుగా చెబుతారు. ఈ కోట చుట్టూ ఉన్న దట్టమైన అడవుల్లో పెద్ద పులులు పెద్ద సంఖ్యలో ఉన్నందున దారా తప్పించుకు పోయేందుకు కూడా అవకాశం లభించలేదని అంటారు.

నీలకాంత్‌లోని ఆలయాలు పది శతాబ్దాల నాటివి. అవి ప్రస్తుతం జీర్ణావస్థలో ఉన్నాయి. ఈ అలయాలను కొండల్లో తొలిచారు. ఈ కొండ ఉపరితలం ఒకప్పుడు ఒక పట్టణమని, దాని పేరు రాజోర్‌ఘర్ అని చరిత్ర చెబుతోంది. ఇది రాజపుత్రులలోని బర్గూజా తెగ రాజుల పాత రాజధాని అని ప్రతీతి. ఈ కొండల్లో దాదాపు 360 ఆలయాలను నిర్మించారని, అయితే ఇప్పుడు చాలా కొద్దిగా మాత్రమే



మిగిలి ఉన్నాయని అంటారు. వీటిలో కొన్ని శత్రు రాజుల దాడుల వల్ల ధ్వంసం కాగా మిగిలినవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిథిలమైపోయాయి. ఈ నీలకాంత్, కంక్వారీ ప్రస్తుతం రిజర్వ్ అడవిగా ఉన్న ప్రాంతంలో 492 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిని సందర్శించాలంటే సిరిస్కా పులుల సంరక్షణా కేంద్రం గుండా వెళ్ళాల్సి ఉంటుంది. సిరిస్కా సంరక్షణా కేంద్రం ఆల్వార్‌కు 37 కి.మీ. దూరంలో ఉంది. సిరిస్కాకు వెళ్ళే మార్గం చక్కటి ప్రకృతి దృశ్యాలతో అలరిస్తుంది. ఇది ఆరావళీ పర్వతాల ఒడిలో ఒదిగి ఉండటమేగాక స్వతహాగా కూడా ఎంతో సుందరమైనది.

సిరిస్కా సంరక్షణా కేంద్రాన్ని 1955లో ఏర్పాటు చేయగా, దీనిని 1979లో ప్రాజెక్ట్ టైగర్ కింద చేర్చారు. ఈ ప్రాంత పర్యటనకు వెళ్ళాలంటే ఉదయాన్నే బయలుదేరడం మంచిది. సిరిస్కాకు కంక్వారీ 23 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మొత్తం ప్రదేశం చుట్టూ కొండలతో చుట్టి ఉండి కదులుతున్న కప్పులాగా ఉంటుంది. కంక్వారీ కోటకు గుండ్రంగా గోపురాలు ఉన్నాయి. నీలకాంత్ ఆలయాలు సిరిస్కాకు 29 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఇక్కడ మొత్తం 360 ఆలయాలు ఉన్నాయి. వాటిలో అతి పెద్దది శివాలయం. పెద్ద పిరమిడ్ వంటి ఈ ఆలయ గోపురాన్ని స్త్రీ, పురుషులు, దేవీ దేవతల బొమ్మలతో అలంకరించారు. మేవార్‌లోని బరోలీలో ఉపయోగించిన శిల్ప శైలినే ఇక్కడ కూడా ఉపయోగించారు. ఈ ఆలయాలను 1010లో నిర్మించారన్నందుకు తార్కాణంగా ఈ ఆలయంలోని గణేశుని విగ్రహం ఉంది.

ఈ ప్రదేశాన్ని సందర్శించేందుకు సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకూ అనుకూలంగా ఉంటుంది. ఇక్కడకు రైలు, రోడ్డు, విమాన మార్గాల ద్వారా వెళ్ళ వచ్చు. ఆల్వార్‌కు 148 కి.మీ. దూరంలో ఉన్న జైపూర్ దీనికి సమీప విమానాశ్రయం. ఆల్వార్‌కు రోజంతా రైళ్ళు వచ్చి పోతుంటాయి. బస్ సదుపాయం కూడా చాలా చక్కగా ఉంది. ప్రతి అర గంటకు ఢిల్లీ-జైపూర్ రోడ్డు మార్గాన బస్ సదుపాయం ఉంది. ఆల్వార్‌లో మంచి వసతి సదుపాయాలు కూడా ఉన్నాయి. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి సంస్థ మీనల్, టైగర్ డెన్, లేక్ ప్యాలెస్ అనే మూడు హోటళ్ళను నిర్వహిస్తోంది.

నాడు 'పల్లె నుండి ఢిల్లీ' దాకా...



చలపాక ప్రకాష్

ఎస్.ఆర్. భల్లం సాహితీ ప్రస్థానం

నేడు 'ఆంధ్ర నుండి అమెరికా' వరకు...

ఒక కవి రాసిన కవితగాని, ఒక ఉపన్యాసకుడు వెలువరించే మాటలు గాని పాఠకుల (శ్రోతల) హృదయాలలోకి బల్లెంలా దూసుకుపోయి హృదయాన్ని అవి తాకినప్పుడే ఆ రాతలకు, మాటలకు ఒక ప్రయోజనం, సార్థకత చేకూరుతాయి. ఆ విధంగా రాయగల నేర్పు, ఉపన్యసించగల సత్తా గలిగి పాఠకుల్ని తన మాటలు, రాతల మూటలతో మంత్రముగ్ధుల్ని చేయగలిగిన కవి, ఉపన్యాసకుడు ఎస్.ఆర్.భల్లం. 'ఎస్.ఆర్.భల్లం'గా తెలుగు సాహితీ ప్రపంచానికి ప్రసిద్ధుడుగా పేరుగాంచిన 'భల్లం సూర్యనారాయణరాజు' ఇప్పటివరకు నీటిభూమి, గూడు వదిలిన గువ్వలు, చిగురు కేక, కవితా సంపుటాలు, 'కొల్లేరు' దీర్ఘకవితా కావ్యం, గోపీ నానీల సమాలోచనమ్ తదితర గ్రంథాలు వెలువరించారు. 'అద్దేపల్లి' సాహిత్యంపై పరిశోధకునిగా, నానీ ప్రక్రియ పరివ్యాప్తకునిగా, సి.నా.రె. సాహిత్య ఉపన్యాసకునిగా తదితర తెలుగు సాహితీ ప్రపంచంలో నిత్య సాహిత్య కృషీవలుడిగా తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్నారు. తెలుగు కవితా ప్రక్రియలలో ఆయన చేసిన, చేస్తున్న ప్రయోగాల గురించి తెలుసుకునేందుకు 'కళాసాహితి'తో చేసిన ముఖాముఖీ...

- **మీ తొలి కవిత...?**

నా మొదటి వచన కవిత 'జనత గుండెల్లోన -నిదురలేచిన నవత' ఆంధ్రపత్రికలో అచ్చయ్యింది. ఆ తర్వాత రేడియో, దూరదర్శన్‌లలో అనేక కవితలు, పాటలు, ప్రసారమయ్యాయి, పత్రికలలో కూడా ప్రచురింపబడ్డాయి. నా తొలి కవితాసంపుటి మానవ సంబంధాలు. సమాజం పట్ల ప్రేమ అనే వస్తువుగా స్వీకరించి కొత్త అభివ్యక్తితో రాసిన 'నీటి భూమి' తెలుగులోనే కాకుండా ఆంగ్లం, హిందీ, తమిళం, కన్నడ భాషల్లోకీ అనువదింపబడింది.

- **అసలు మీరు కవిత్వం రాయడానికి స్ఫూర్తినిచ్చిందెవరు?**

'కవి సుధానిధి' గోమాత కార్యకర్త భల్లం తిరుపతి నా తండ్రి కావటం, పుస్తక పఠనం హాబీగా చిన్నప్పటి నుండి నాకుండటం, అందులో 'భాషా ప్రవీణ' చదవటం వంటి అంశాలన్నీ నేను కవిత్వం రాయడానికి ప్రేరణ కలిగించాయి. సి.నా.రె. 'అక్షరాల గవాక్షాలు' 'ఉదయం నా హృదయం' చదివాక వచన కవిత్వం మీద దృష్టి పెట్టాను. కాని మొదట్లో పద్యాలే రాసేవాణ్ని.

- **సినారె సాహిత్యంపై 'పల్లె నుంచి ఢిల్లీదాకా' వంద ఉపన్యాసాలివ్వటం ఇటీవల మీరు పూర్తి చేసారు కదా.... అసలు దీనికి ప్రేరణ ఏమిటి? అవి ఎలా సాగాయి?**

చిన్న వయసులో తాత గారి ఊరైన కొల్లేరు ప్రాంతంలోని గోకర్ణపురం వెళ్ళినప్పుడు 'దాలిబాచి' అనే డెబ్బై ఏళ్ళ వ్యక్తి తారసపడి, నా చేతిలోవున్న సినారె 'ఉదయం నా హృదయం' పుస్తకాన్ని గురించి చెప్పమన్నాడు. నాకు తెలిసిందంతా అనర్గళంగా చెప్పాను. ఆయన అందుకు చాలా సంతోషపడి నన్ను సైకిల్ ఎక్కించుకొని చుట్టు ప్రక్కల గ్రామాలన్నీ తిప్పుతూ సినారె పై ఉపన్యాసాలిప్పించాడు. ఆ సమయంలో మా నాన్నగారు సినారె పై నూరు ఉపన్యాసాలిస్తే ఒక రికార్డుగా వుంటుందని చెప్పడంతో, ఆయనిచ్చిన స్ఫూర్తితోనే వంద ఉపన్యాసాలిచ్చాను. ఇక ఈ ఉపన్యాసాలు ఏ విధంగా సాగాయంటే కొల్లేరు నుండి ప్రారంభించబడి ఢిల్లీతో 100 పూర్తిచేసాను. 25వ ఉపన్యాసం విజయవాడలోను, 50వ ఉపన్యాసం విశాఖలోను, 75వ ఉపన్యాసం హైదరాబాద్ రవీంద్రభారతిలో చేసాను. తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోనూ, కడప, కర్నూలు, హైద్రాబాద్ ఉస్మానియా, ఎ.జి.ఆఫీస్ రంజని-సంస్థల్లోను ఇచ్చి చివరగా ఢిల్లీలో 11-3-2003 తేదీతో 100 ఉపన్యాసాలు పూర్తిచేసాను.

- **ఇది ఇంతటితో ముగుస్తుందా? లేక...?**

ఆ అంకం పూర్తయినట్లే, కాని మళ్ళీ 'ఆంధ్రా నుండి అమెరికా వరకు' అనే పేరుతో ఈ ఉపన్యాసాలు ప్రారంభించాను. 'బాంబే' తెలుగు సాహితీ సమితి ద్వారా ప్రారంభించబడి, ఇప్పటికి 3 రాష్ట్రాలలో ఉపన్యాసాలు పూర్తిచేసాను. ఇలా 24 రాష్ట్రాలలో పూర్తయిన తర్వాత అమెరికాలో చిట్టచివరి ఉపన్యాసంతో ముగించాలనుకుంటున్నాను.

- **మీరు వంద ఉపన్యాసాలిచ్చే ప్రయోగం చేయటానికి మన సాహిత్యరంగంలో ఎందరో కవులుండగా 'సినారె'నే ఎందుకు ఎంచుకున్నారు?**

చెప్పిన చోట చెప్పకుండా, చెప్పిన విషయం చెప్పకుండా ఆంధ్రప్రదేశమంతా తిరుగుతూ వంద ఉపన్యాసాలివ్వాలంటే అంత సాహితీ సృజన చేసిన కవి మనకు దొరకాలి. అటువంటి సందర్భంలో సినారెనే సరైన ఛాయిస్ అనుకున్నాను.

- **మీరు 'నానీ'ల ప్రక్రియ పరి వ్యాప్తకాలు కూడా కదా! ఈ ప్రక్రియకు మీరు చేసిన సేవ గురించి చెప్పండి?**

నానీల సృష్టికర్త ఆచార్య ఎన్.గోపి, 'గూడు వదిలిన గువ్వలు' పేరుతో నేను రాసిన నానీలు

సంపుటికరించి గోపి గారికే అంకితమిచ్చాను. ఆ విధంగా గోపి నానీలకు తొలి వారసుడినైయ్యాను నేను. అనేక కవి మిత్రుల్ని నానీలు రచించడానికి ప్రోత్సహించాను. తత్ఫలితమే సోమేపల్లి వెంకటసుబ్బయ్య 'తొలకరి చినుకులు', అంబళ్ళ జనార్ధన్ 'బొంబాయి నానీలు' తదితర సంపుటాలు వెలుగు చూసాయి. రసరాజు, ద్వా.నా.శాస్త్రి, తుమ్మిడి నాగభూషణం తదితరులు ఆ ప్రేరణతోనే నానీలు రాస్తున్నారు. బుడిబుడి పదాలలో భూగోళమంత భావాల్ని ఇముడ్చుకోవడమే కాదు, స్వదేశీ సాహిత్య ప్రక్రియగా కూడా ముద్ర వేసుకున్న నాని, ఆంధ్ర సాహిత్య లోకంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోగలదని నా ప్రగాఢ విశ్వాసం.

- **వచన కవిత, నానీ – ఈ రెండిటిలో మికిష్టమైన ప్రక్రియ ఏది?**

రెండూ నా కిష్టమే. వచన కవిత ఒక మహా వృక్షమైతే, నానీలు – మధుర ఫలాలని చెప్పగలను.

- **ఈ రంగంలో మీ కొచ్చిన అవార్డులు, రివార్డులు...?**

మచిలీపట్నం ఆంధ్ర సరస్వతి సమితి, తాడేపల్లి గూడెం 'తెలుగు సాహితీ సమాఖ్య', విజయవాడ 'ఎక్స్‌రే', హైదరాబాద్ 'రంజని' లనుండి ఉత్తమ కవితా అవార్డు, ఢిల్లీ తెలుగు అకాడమీ పురస్కారం, ముంబాయి ఆంధ్ర మహాసభ పురస్కారం, విశ్వకవి కవితా సత్కారం,

2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం, 2004 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు!.. ఇలా చాలా గుర్తింపు వచ్చింది.

- **ఇప్పుడొస్తున్న తెలుగు సాహిత్యం పై మీ అభిప్రాయం... నవతరం కవులకు మిరిచ్చే సందేశం... సూచనలు...?**

తెలుగు సాహిత్యం ఆశాజనకంగానే వుంది. వస్తు వైవిధ్యం, శైలీ వైవిధ్యం ఇప్పటి కవుల్లో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆధునిక కవిత్వ అంతర్దశ పోస్ట్ మోడర్నిజమ్ పొయిట్రీగా అభివర్ణించ వచ్చు. ఇక పోతే, యువకవులకు సందేశాన్నిచ్చేంత పెద్ద వాడ్ని కాను. కాకపోతే ఇప్పటి కవులు బాగా రాస్తునే వున్నారు గాని, కొందరిలో అధ్యయన లోపం ప్రస్తుత మవుతోంది. కవులు ఎక్కువ చదవాలి. తక్కువ రాయాలి. అప్పుడే కవిత్వం చక్కగా పండుతుంది. ❖



కడలి కన్నెర్ర చేసింది
కనుపాపలపై కనికరం చూపకుండా
కాలసర్పమై నీటికోరలతో కాటేసింది
ఒక సునామి... ఒక గూగీస్...
ఒక ఉప్పెన... ఒక పెనువాగు
పేరేదయితేనేం...
ప్రళయం... మహాప్రళయం...
జలప్రళయం...

అలలపైన వచ్చే గాలికి
మైమరచింది ఇక్కడే
ఇసుకతో మాట్లాడి జేబుల
నిండా నింపుకుంది
ఇక్కడే
ఇప్పుడిక్కడేవిటీ శవాల
మయం
కళేబరాల కకావికల
హృదయ విదారకం
బీచ్‌లన్నీ బీభత్సమయం
మొన్నటి దాకా
కలం రెక్కలతో
కడలి అంచులపై
పరుగెత్తినా పాదాలు
అలల ఒడిలో హాయిగా
ఆడుకున్న చిన్నారులు
గూడుకు... బ్రతుకు జాడకు
గుండెగా మారిన వలలు
శికార్ కళలను సముద్రంపై
మోసుకెళ్ళిన పడవలు

ఒకటేవిటి... అన్నీ
మరణ అలలపై
దూది పింజల్లే తేలియాడుతున్న
విగత దృశ్యాలు

తల్లులు బిడ్డలను వెదకటం
బిడ్డలు తల్లుల్ని గుర్తు పట్టడం
తెగిన బంధాల్ని చివరిగా
చూసుకోవడమొక పరీక్ష
నడుస్తుంటే ఇసుకకు బదులు
కాళ్ళకు శవాలు చుట్టుకుపోతాయి
చూపులు గాబరాగా ఆప్తులయిన వారి
ఆకారాల్ని వెతుకుతున్నాయి.

నాగపట్నం కడలూరు గాలే ఇంకెన్నో...
జలప్రళయంలో మునిగి
ముక్కుమూసుకున్నాయి
అవిగో శ్వాసలను తినేసిన అలలు
అటూ ఇటూ పరుగులు పెడుతున్నాయి.
ఇంతకీ ఈ స్థితి జాలిలేని ప్రకృతిదా?
పరిస్థితి పసిగట్టలేని పాలకులదా??

- నూకపంగు వెంకయ్య

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

రెండో భార్య - హక్కులు

నేను ఒక నిరుపేద గిరిజన మహిళను. మా ఆయనకు మొదటి భార్య ఉండగా నన్ను రెండవ భార్యగా పెళ్ళి చేసుకొని రెండు సం॥. నాకు బాబు పుట్టిన తరువాత, తన మొదటి భార్య గొడవ కారణంగా నన్ను ఇంట్లోంచి తరిమివేశారు. మా ఆయన ఆర్.టి.సి.లో ఉద్యోగం చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల తరువాత మళ్ళీ మా ఆయన నా దగ్గరకు వస్తున్నారు. కాని మా గురించి పట్టించుకోవటం లేదు. నా కుమారునికి నేను కూలీ పని చేస్తూ చదివిస్తున్నాను, మా వారి జీతం నుండి మెయింటెనెన్స్ ఎంతో కొంత పొందాలంటే నేనేమి చేయాలి. ఆయనగారు నన్ను వివాహము చేసుకున్న నాటి ఫొటో లాంటి ఆధారాలు ఏమి నా దగ్గర లేదు. ప్రస్తుతం నేను ఏమి చేయాలి?

- ఆర్.శారదాబాయి, వనంపల్లి, మెదక్.

హిందూ వివాహ చట్ట ప్రకారం మీ వివాహం చెల్లనేరదు. మొదటి భార్య బ్రతికుండగా విడికాగితాలు కాకుండా ఇంకో వివాహం చెల్లనేరదు. అందువల్ల మీ వారి జీతం నుండి మీకు ఎటువంటి భృతిని పొందజాలరు. మీ బాబు ఖర్చులకు గాను, జీవన భృతి, చదువుకు అయ్యే ఖర్చులు, వగైరా పొందవచ్చును. మీ బాబు పేరిట గార్డియన్‌గా మీరు కోర్టులో పిటిషన్ వేసి మీ వారి జీతం నుండి పొందవచ్చును.

ట్రిబ్యునల్‌కి వెళ్ళొచ్చా?

మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి (స్టెనో) చనిపోతే నాకు *Compassionate grounds* లో అటెండర్ గా ఉద్యోగం ఇచ్చారు. ప్రస్తుతం ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నాను. ఉద్యోగం రాక పూర్వమే నేను ఇంటర్మీడియట్‌లో 74.3 శాతం తో పాసయ్యాను. అయినా నాకు జూ. అసిస్టెంట్‌కు బదులు అటెండర్‌గా ఉద్యోగం ఇచ్చారు. జూ.అసిస్టెంట్ ఇవ్వమని అడిగితే లేవు అని చెప్పారు. నాకు కలెక్టరేట్‌లో అన్యాయం జరిగింది. నా పుట్టిన రోజు 01-01-1985. డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ 31-12-2002 . దీని ప్రకారం నేను ఒక రోజు మైనర్ సర్వీసు చేసి ఉన్నాను. నాకు జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 349, తేదీ: 12-6-86 ప్రకారం మైనర్ సర్వీస్ నాట్ కౌంటెబుల్ అనే కండిషన్‌తో ఉద్యోగం ఇచ్చారు. ప్రస్తుతం నేను అదనంగా టైప్‌రైటింగ్ ఇంగ్లీషు హైయర్ గ్రేడ్, తెలుగు లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణుడనయ్యాను. నేను హై కోర్టు, ట్రిబునల్‌కు వెళితే న్యాయం జరిగి, జూ. అసిస్టింట్ లేదా టైపిస్ట్ జాబ్ వస్తుందని తెలిసింది. కావున దయచేసి జూ.అసిస్టెంట్ టైపిస్టు జాబ్ వచ్చే మార్గాన్ని చూపగలరు.

- యం.రవి, వీరన్నపేట, మహబూబ్‌నగర్.

మీ అర్హతలకు తగిన ఉద్యోగం, జూనియర్ అసిస్టెంట్ పోస్టు మీరు జాయిన్ అయ్యే నాటికి ఖాళీగా ఉందని, నిరూపించగలిగితే వాటి సమాచారంతో మీరు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో అప్లికేషన్ వేయవచ్చును. ఆ రోజు ఖాళీ ఉన్నదని నిరూపిస్తే మీ అర్హతకు తగినట్లు ఉద్యోగం పొందగలుగుతారు. అప్పాయింట్‌మెంట్ అయ్యాక అదనంగా వచ్చిన క్వాలిఫికేషన్ మీకు ఆ నాటికి వర్తించదు.

అనవసర భయాలు వద్దు

నాపై 6 నెలల క్రితం ఒక క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది. 9 రోజులు రిమాండ్‌లో ఉన్నాను. కాని నన్ను అనవసరంగా ఇరికించారు. త్వరలో (2-3 నెలలు) ఈ కేసు నుండి తప్పకుండా నేను నిర్దోషిగా బయటపడతాను. ఈ కేసులో నేను A2 ను. నా సమస్య ఏమిటంటే నేను ప్రభుత్వోద్యోగిని. ఈ కేసు పెట్టినపుడు అప్రంటిస్‌లో ఉన్నాను. అప్పటికి నా సర్వీసు 1సం॥7 నెలల 7 రోజులు. అప్పటికి నేను రెగ్యులరైజ్ కాలేదు. ఈ మధ్యనే రెగ్యులరైజ్ అయ్యాను. కాని ఎఫ్ఐఆర్, కేస్ డైరీ ఛార్జీషీట్‌లో అక్యూపేషన్ వద్ద గవర్నమెంట్ ఎంప్లాయికి బదులు ప్రైవేట్ ఎంప్లాయ్ అని పడింది. ఇంకా నా పేరు కూడా పూర్తిగా రాయలేదు. ఇది నాకు తెలియకుండానే రాశారు. దీనివల్ల ఫ్యూచర్‌లో ఏదైనా ప్రాబ్లమ్ వస్తుందేమోనని నాకు భయంగా ఉంది. మా అడ్వకేట్‌ను అడిగితే ఆయన పోలీసు వారు వ్రాసినదానితో సంబంధం ఉండదు. దీని గురించి చింతించాల్సిన అవసరం ఉండదు అన్నారు. కాని నాకెందుకో భయంగా ఉంది. కోర్టులో కూడా నా పేరు, వృత్తి ఏమి అడగలేదు. ఇపుడు నేనేమి చేయాలి. నేనింతవరక సస్పెండ్ కాని డిస్మిస్ కాని కాలేదు.

- ఒక నిరపరాధి

మీకై మీరు లేని భయాన్ని కొని తెచ్చుకుంటున్నారు. డిపార్టుమెంట్‌కు తెలిస్తేనే సమస్య, మీకై మీరు కంగారు పడి చెప్పకోవలసిన పని లేదు. మీరు నిశ్చితంగా ఉద్యోగం చేసుకోండి. అనవసర భయాల్ని కొని తెచ్చుకోవద్దు.

కొబ్బరి, నువ్వులతో అరిసెలు

కావలసిన వస్తువులు :

బియ్యం	: ఒక కిలో
కొబ్బరి కాయ	: ఒకటి
బెల్లం	: ఒక కిలో
నువ్వులు	: వంద గ్రాములు
నెయ్యి లేక నూనె	: ఒక కిలో
ఏలకులు	: 10
గసగసాలు	: 50 గ్రాములు

తయారుచేసే విధానం : బియ్యం శుభ్రంగా కడిగి ఒక రోజు ముందుగా నీళ్ళలో నానబెట్టాలి. నానిన బియ్యాన్ని వడపోసి రోటిలో పిండి కొట్టాలి లేదా తడి బియ్యం మర పట్టించుకోవాలి. కొబ్బరికాయ కోరుకోవాలి. ఈ కొబ్బరికి కొద్దిగా నెయ్యి వేసి దోరగా వేయించుకోవాలి. అలాగే నువ్వులు, గసగసాలు కూడా దోరగా వేయించుకోవాలి. ఏలకులు పొడి కొట్టుకోవాలి. బెల్లం తరగాలి. బెల్లంలో కొద్దిగా నీళ్ళు పోసి పొయ్యి మీద పెట్టాలి. మర పిండి అయితే బెల్లం ఓ వంద గ్రాములు తగ్గించాలి. గట్టి పాకం వచ్చాక కొబ్బరి, గసగసాలు, నువ్వులు, ఏలకుల పొడి వేసి కలపాలి. తరువాత పాకంలో కొద్దిగా నెయ్యివేసి కలపాలి. పిండి పోస్తూ ఉండలు కట్టకుండా తిప్పాలి. దించి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నెయ్యి పోసి కాగనివ్వాలి. ప్లాస్టిక్ కవర్ మీద నెయ్యి రాసి నిమ్మకాయ సైజులో ఉండలు చేసి గుండ్రంగా, పల్చగా వత్తుకోవాలి. ఇవి నేతిలో వేయగానే బాగా పొంగుతాయి. రెండు వైపులా కాలనిచ్చి అరిసెలు వత్తే గరిటెతో గట్టిగా వత్తి తీసేయాలి. బాగా ఆరనిచ్చి డబ్బాలో పెట్టుకోవాలి. ఇవి కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

పెసర పిండితో చక్రాలు

కావలసిన వస్తువులు :

బియ్యం పిండి	: ఒక కిలో
వెన్న లేక డాల్డా	: వంద గ్రాములు
పెసరపప్పు	: పావు కిలో
ఇంగువ	: కొంచెం
గసగసాలు	: 50 గ్రాములు
కారం	: ఒక స్పూను
పసుపు	: చిటికెడు
వాము	: 50 గ్రాములు
నూనె	: ఒక కిలో
ఉప్పు	: తగినంత

తయారుచేసే విధానం : బియ్యం పిండిని జల్లించుకోవాలి. సాయ పెసరపప్పు రాళ్ళు లేకుండా శుభ్రం చేసుకోవాలి. పెసరపప్పును కుక్కర్లో పెట్టి మెత్తగా ఉడికించుకోవాలి. మిక్సీలో వేసి మెత్తగా పలుకులు లేకుండా రుబ్బుకోవాలి. గసాలు, వాము, కారం, ఇంగువ, ఉప్పు, పసుపు, వెన్న, పెసర పిండి, వరి పిండి కలుపుకోవాలి. స్టౌమీద బాండీ పెట్టి నూనె పోసి కాగనివ్వాలి. తక్కువ సెగలో ఉంచుకోవాలి. చక్రాల గిద్దలలో పిండి పెట్టి వత్తుకోవాలి. లావు చక్రాలు అయితే బాగుంటాయి. ఇవి కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ కొత్త సంవత్సరంలో బోలెడంత మంది నేస్తాలతో స్నేహం చేయాలనుకుంటున్నారా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకు కూడా చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.
మరి మా అడ్రస్: **కలం స్నేహం**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

హ్యా పీ న్యూ ఇ య ర్

పేరు : మొగలిపురి లక్ష్మి
వయసు : 7 సం॥
చదువు: 2వ తరగతి
హాబీలు: ఆటలు ఆడడం, టీవీ చూడడం, అల్లరి చేయడం.
చిరునామా:
మొగలిపురి లక్ష్మి, డాటరాఫ్ నరసింహారావు, రాగోలు (పోస్ట్), శ్రీకాకుళం (మం & జిల్లా)
పిన్: 532 486.

పేరు : ఎం.డి.జామీరోద్దీన్
వయసు : 12 సం॥
చదువు: 7వ తరగతి
హాబీలు: ఆటలు ఆడడం, ప్రజాశక్తి పేపరు, కథలు చదవడం, కలంస్నేహం చేయడం, టీవీ చూడడం.
లక్ష్యం: డాక్టర్ లేదా కలెక్టర్ కావడం.
చిరునామా:-
ఎం.డి.జామీరోద్దీన్, సన్నాఫ్ ఎం.ఎ.ఖుద్దూస్, హోలి స్పిరిట్ స్కూల్, షాబాద్, రంగారెడ్డి జిల్లా.

పేరు : ఎం.డి.మాలిక్
వయసు : 13 సం॥
చదువు: 8వ తరగతి
హాబీలు: చదవడం, రాయడం, చెస్ ఆడడం, ప్రజాశక్తి చదవడం.
చిరునామా:
ఎం.డి.మాలిక్,
సన్నాఫ్ శేఖ్‌బాలె (ఆర్.ఎం.పి డాక్టర్), ముసాపేట్ (గ్రా), అడ్డాకుల (మం), మహబూబ్‌నగర్ జిల్లా.

పేరు : కె.సంధ్య
వయసు : 10 సం॥
చదువు: 4వ తరగతి
హాబీలు: కలంస్నేహం చేయడం, పుస్తకాలు చదవడం, పాటలు వినడం.
చిరునామా:
కె.సంధ్య,
డాటరాఫ్ కె.అంజాగౌడ్, షాద్‌నగర్ (గ్రా), గజవాడ (పోస్ట్), అల్లాదుర్గ్ (మం), మెదక్ జిల్లా.
పిన్: 502 269.

పేరు : టి.సాయి స్నేహ
వయసు: 10 సం॥
చదువు: 5వ తరగతి
హాబీలు: డ్రాయింగ్ వేయడం, ప్రజాశక్తి చదవడం, డాన్స్ చేయడం.
లక్ష్యం: టీచర్ కావడం.
చిరునామా:
టి.సాయి స్నేహ,
డాటరాఫ్ టి.మల్లికార్జునరావు, డోర్ నం: 7/39, గాంధీ బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పేరు : కె.మహేష్‌కుమార్
వయసు : 16 సం॥
చదువు: 10వ తరగతి
హాబీలు: క్రికెట్ ఆడడం, పుస్తక పఠనం.
చిరునామా:
కె.మహేష్‌కుమార్,
సన్నాఫ్ కె.భాస్కర్,
డోర్ నం: 4-1-18/62,
రోడ్డు నం: 3, సంగమేశ్వ[illegible] కాలనీ,
బాన్సువాడ (పోస్ట్ [illegible] మం),
నిజామాబాద్ జిల్లా. పిన్: 5[illegible]187.

పేరు : లెల్లెల శిరీష
వయసు : 10 సం॥
చదువు: 3వ తరగతి
హాబీలు: ఆటలు ఆడడం, చదవడం, పాటలు పాడడం, డాన్స్ చేయడం, డ్రాయింగ్ వేయడం.
లక్ష్యం: డాక్టర్ కావడం.
చిరునామా:
ఎల్ శిరీష, డాటరాఫ్ ఎల్.బాలకృష్ణ, 3వ తరగతి, రోల్ నం.39, ఎ సెక్షన్, కేంద్రీయ విద్యాలయం పికెట్, సికింద్రాబాద్.